# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 149 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 07 - జున్- 2025


## ఉత్తమ్ అబద్ధాలు చూస్తే.. గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు




## దేశంలో 5,000 దాటిన కొవిడ్ కేసుల సంఖ్య

దేశంలో క్రమంగా పెరుగుతున్న కొవిడ్? కేసులు

- 24 గంటల్లో నలుగురు మృతి

తాజా లెక్కల ప్రకారం, కొవిడ్? కేసుల సంఖ్య 3,364కు చేరింది.

కొవిడ్ -19 కేసులు విపరీతంగా పెరుగుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు



ఢిల్లీ: దేశంలో కరోనా మహమ్మారి కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. రోజురోజుకు కేసులు భారీగా నమోదు అవుతున్నాయి. ఇప్పుడు? యాక్టివ్? కేసుల సంఖ్య 5,000 మార్కును దాటింది మిగతా..2లో

## హమాస్ ప్రత్యర్థులకు మేం మద్దతు ఇస్తున్నాం...

హమాస్‌కు వ్యతిరేకంగా 'నేర ముఠా'?

గాజాలో ఇజ్రాయెల్ వ్యూహంపై తీవ్ర విమర్శలు

సహాయ సామగ్రి లూటీ చేశారని సదరు ముఠాపై ఆరోపణలు



గాజాలో హమాస్‌ను వ్యతిరేకిస్తున్న ఒక వివాదాస్పద సాయుధ ముఠాకు తమ దేశం మద్దతునిస్తోందని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అంగీకరించడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ చర్య తమ సైనికుల ప్రాణాలను కాపాడేందుకేనని ఆయన సమర్థించుకున్నప్పటికీ, ఈ బృందం మానవతా సాయాన్ని లూటీ చేస్తోందని, ఇది ఒక 'నేర ముఠా' అని వస్తున్న ఆరోపణలతో పరిస్థితి మరింత జటిలంగా మారింది. భద్రతా నిపుణులు సైతం ఈ వ్యూహంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాజాలోని హమాస్ వ్యతిరేక వర్గానికి ఇజ్రాయెల్ భద్రతా దళాలు మిగతా..2లో

## ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు.. తెలంగాణ హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం



- బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని మంత్రి ఆవేదన
- ఈ ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్ర మంత్రులకు లేఖలు రాశామని వెల్లడి
- బనకచర్లను తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని తేల్చిచెప్పిన మంత్రి
- కృష్ణా జలాల విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసిందని విమర్శలు

## బీఆర్ఎస్ పేరు మార్చిన రేవంత్..

# యాదగిరిగుట్ట వేదికగా కొత్త పేరు ప్రకటన

- తాము అధికారంలోకి వస్తే మళ్లీ యాదగిరిగుట్టగా మారుస్తామని చెప్పాం..
- ఇచ్చిన మాట ప్రకారం పనులు ప్రారంభించామని అన్నారు.
- మూసీ ప్రాంత ప్రజల కష్టాలు చూసేందుకు వచ్చాను..
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అందరు కాంగ్రెస్ నేతలను 50 వేల పైచిలుకు మెజార్టీతో గెలిపించారు.
- తాము మూసీని డెవలప్ చేసుకుంటాం అనేసరికి ఏడ్చి గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు.



వివరాలు 2లో..

హైదరాబాద్ : బీఆర్ఎస్ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి( తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం సీఎం రేవంత్ యాదాద్రిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం తిరుమలాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహాస్వామి ఆశీస్సులతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని అన్నారు. గతంలో యాదగిరిగుట్ట పేరు మార్చి యాదాద్రి చేశారు.. తాము అధికారంలోకి వస్తే మళ్లీ యాదగిరిగుట్టగా మారుస్తామని చెప్పాం..

## అది బీఆర్ఎస్ కాదు, దెయ్యాల రాష్ట్రసమితి

'తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం.




యాదాద్రి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి దాదాపు రెండు వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

తిరుమలాపూర్ బహిరంగ సభలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి తెలియచెప్పారు.

హైదరాబాద్ : యాదాద్రి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం తిరుమలాపూర్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, మిగతా..2లో

## సింధూ జలాల కోసం పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి..



- సింధూ జలాల ఒప్పందంపై పాకిస్థాన్ తీవ్ర ఆందోళన
- నిర్ణయాన్ని మార్చుకోవాలని భారత్‌కు నాలుగు లేఖలు
- మేలో ఒకటి, 'ఆపరేషన్ సిందూర్' తర్వాత మూడు లేఖలు
- పాక్‌లో తీవ్ర కరవు భయాలు.. చర్చలకు రావాలని వినతి

అమరావతి : సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో పాకిస్థాన్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది.

## ముంబయిలా విశాఖ

# లక్ష ఎకరాలు గుర్తించాలి

### అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

- సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన నీతిఆయోగ్ సమావేశం
- విశాఖను మరో ముంబయిలా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించిన సీఎం
- 8 జిల్లాలతో విశాఖ ఎకనమిక్ రీజియన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది.
- వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు గుర్తించాలని అధికారులను సీఎం ఆదేశించారు.
- మూలపేట-విశాఖపట్నం, విశాఖపట్నం-కాకినాడ మధ్య బీచ్ రహదారులు నిర్మిస్తామని సీఎం తెలిపారు.



అమరావతి : 'విశాఖ ఎకనమిక్ రీజియన్'ను ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల సంపద సృష్టి ఈ రీజియన్ నుంచి జరగాలని ఆయన సూచించారు. ఈ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధిలో భాగంగా మూలపేట కాకినాడ మధ్య బీచ్ రహదారులు నిర్మిస్తామని వెల్లడించారు. వచ్చే ఏడేళ్లలో విశాఖను మరో ముంబయి నగరంలా తీర్చిదిద్దాలని సీఎం నిర్దే శించారు. అమరావతి సచివాయ లంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నీతి ఆయోగ్ సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ ట్రాన్సిషన్ రోడ్ మ్యాప్‌పై రాష్ట్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ మిగతా..2లో


## జైలు నుంచి బయటకు వచ్చి తొడగొట్టి చెప్పాను



- ఆలేరులో రూ.1500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- 60 కిలోల బంగారంతో యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిర్మాణం
- బీఆర్ఎస్ అంటే 'దెయ్యాల రాజ్య సమితి' అని తీవ్ర విమర్శలు

హైదరాబాద్ : నన్ను జైలుకు పంపిన వారిని గద్దె దించుతానని శపథం చేశానని, ఆ విధంగా తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆలేరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, "నాకు ఇతర కోరికలేమీ లేవు. నన్ను జైలుకు పంపిన వ్యక్తిని పదవి నుంచి తొలగించాలనుకున్నాను.

## ఉత్తమ్ ఏం చెప్పినా అబద్ధమే.. హరీష్ ఆగ్రహం



- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.
- అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్‌ను ఉత్తమ్ మించిపోయారని వ్యాఖ్యలు చేశారు.
- ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్ధమే అని అన్నారు.

## ఏఐలో నైపుణ్య శిక్షణ కోసం 'ఎన్ విడియా'తో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం



- ఏఐలో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి నారా లోకేశ్ కృషి
- ఏఐ వర్సిటీ దిశగా కీలక అడుగులు
- నేడు నారా లోకేశ్ సమక్షంలో కీలక ఒప్పందం
- 500 ఏఐ ఆధారిత స్టార్టప్‌ల అభివృద్ధికి మద్దతు
- ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అడ్వాన్స్‌డ్ ఏఐ రీసెర్చ్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ఒప్పందం

అమావతి : దేశంలోనే ఏఐ ఆధారిత పరిశోధన, నవీన మిగతా..2లో

# ఉగ్ర కుట్రలను సాగనివ్వం

- శ్రీనగర్‌లో చారిత్రక చినాబ్ వంతెనను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఎన్ని కుట్రలు చేసినా కశ్మీర్ అభివృద్ధి ఆగదని స్పష్టం
- పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావించిన ప్రధాని
- ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు
- భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్‌కు అధికారికంగా అనుసంధానం



వివరాలు 2లో..

ఢిల్లీ: జమ్ముకశ్మీర్ అభివృద్ధి ప్రస్థానంలో చినాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన ఒక కీలక మైలురాయి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, కుట్రలు పన్నినా కశ్మీర్‌లో ప్రగతిని ఎవరూ నిలువరించలేరని ఆయన స్పష్టం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం తొలిసారిగా కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని, శుక్రవారం ఈ ప్రతిష్ఠాత్మక వంతెనను జాతికి అంకితం చేశారు.

## దేశంలో 5,000 దాటిన కొవిడ్ కేసుల సంఖ్య

. కేరళలోనే అత్యధిక కేసులు ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్?, బంగాల్?, దిల్లీలో విపరీతంగా నమోదు అవుతున్నాయి. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజా వివరాలను శుక్రవారం వెల్లడించింది. తాజా లెక్కల ప్రకారం, కొవిడ్? కేసుల సంఖ్య 3,364కు చేరింది. దేశంలో 5,364 యాక్టివ్ కేసులు ఉన్నాయి. గత 24 గంటల్లో నాలుగు మరణాలు నమోదయ్యాయి. 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు 55 మంది చనిపోయారు. మే 22 నాటికి దేశంలో మొత్తం 257 మంది యాక్టివ్ కేసులు ఉన్నాయి. అయితే క్రమంగా కొవిడ్? పెరుగుతున్న కొవిడ్? కేసులను దృష్టిలో పెట్టుకుని ఆక్సిజన్?, ఐసోలేషన్? వార్డులు, వెంటిలేటర్లు, అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచుకోవాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకను సూచించింది. కొవిడ్ -19 కేసులు విపరీతంగా పెరుగుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తనిఖీలతో పాటుగా మాక్? డ్రిల్స్ నిర్వహిస్తుంది. డాక్టర్? సునీత శర్మ డైరెక్టర్? జనరల్? ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జూన్? 2,3 తేదీల్లో విపత్తు నిర్వహణ సెల్, అత్యవసర నిర్వహణ ప్రతిస్పందన సెల్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ , ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ సమీక్ష సమావేశం జరిగింది. ఆ సమయంలో పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని చర్యలను తీసుకుంటున్నమని వారు తెలిపారు. కింద రాష్ట్ర, జిల్లా నిఘా విభాగాలు ఇన్ఫ్లుఎంజా లైక్ ఇల్నెస్ తీవ్రమైన అక్యూట్ రెస్పిరేటరీ ఇల్నెస్ (లను నిశితంగా పరిశీలిస్తున్నాయని అధికారిక వర్గాలు తెలిపాయి. "మార్గదర్శకాల ప్రకారం అన్ని కేసులకు మరియు 5 శాతం కేసులకు పరీక్ష సిఫార్సు చేయాలి. నెట్‌వర్క్ ద్వారా హోల్ జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పాజిటివ్ నమూనాలను పంపుతారు" అని చెప్పాయి.

### హమాస్ ప్రత్యర్థులకు

## మేం మద్దతు ఇస్తున్నాం...

ఆయుధాలు సరఫరా చేశాయని మాజీ రక్షణ మంత్రి అవిగ్డోర్ లీబర్‌మన్ చేసిన ఆరోపణల నేపథ్యంలో నెతన్యాహు ఈ వ్యాఖ్యలు చేశారు. "హమాస్‌ను వ్యతిరేకించే గాజాలోని ఒక వంశాన్ని భద్రతా వర్గాలు క్రియాశీలం చేశాయని లీబర్‌మన్ బయటపెట్టారా? ఇందులో తప్పేముంది? ఇది మంచి విషయమే, ఇది ఇజ్రాయెల్ సైనికుల ప్రాణాలను కాపాడుతుంది," అని నెతన్యాహు గురువారం విడుదల చేసిన ఒక వీడియోలో పేర్కొన్నారు. సమాచారం ప్రకారం, యాసర్ అబు షబాబ్ నేతృత్వంలోని ఈ బృందం, రఫాలోని ఒక స్థానిక బెడౌయిన్ తెగతో సంబంధం కలిగి ఉందని, సహాయ సామగ్రి ట్రక్కులను లూటీ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటోంది. యూరోపియన్ కౌన్సిల్ ఆన్ ఫారెన్ రిలేషన్స్ సైతం షబాబ్‌ను 'నేర ముఠా నాయకుడిగా' అభివర్ణించింది. గతంలో డ్రగ్స్ స్మగ్లింగ్ ఆరోపణలపై హమాస్ ఇతడిని జైలులో పెట్టినట్లు సమాచారం. "పాపులర్ ఫోర్సెస్"గా చెప్పుకుంటున్న ఈ బృందానికి ఇజ్రాయెల్ నుంచి ఆయుధాలు, డబ్బు, ఆశ్రయం లభించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ బృందం "ద్రోహం, దొంగతనాన్ని" తమ మార్గంగా ఎంచుకుందని, ఇజ్రాయెల్‌తో కుమ్మక్కై గాజాలో మానవతా సంక్షోభాన్ని సృష్టిస్తోందని హమాస్ తీవ్రంగా ఆరోపించింది. మరోవైపు, పాలస్తీనా వ్యవహారాల నిపుణుడు మైఖేల్ మిల్‌స్టీన్ వంటివారు ఈ నిర్ణయం "ఒక భ్రమ" అని, ఇది విపత్తుకు దారితీయవచ్చని హెచ్చరిస్తున్నారు. అక్టోబర్ 7 నాటి హమాస్ దాడుల అనంతరం గాజాలో నెలకొన్న భయానక పరిస్థితుల మధ్య, ఈ పరిణామం మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు ఆందోళన చెందుతున్నారు. ఈ ముఠా ఇజ్రాయెల్‌తో సహకరిస్తోందన్న ఆరోపణలను ఖండించినప్పటికీ, ఇటీవలి ఘర్షణల్లో హమాస్ చేతిలో ఈ బృంద సభ్యులు హతమైనట్లు తెలుస్తోంది. హమాస్‌ను బలహీనపరిచే వ్యూహంలో భాగంగా ఇజ్రాయెల్ తీసుకుంటున్న ఈ వివాదాస్పద చర్య, భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చూడాలి

### ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు.. తెలంగాణ హక్కుల కోసం

## ఎంతవరకైనా పోరాడుతాం

హైదరాబాద్ : నకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కార నిబంధనలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు, అపెక్స్ కౌన్సిల్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని ఆయన తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ అంశంపై తమ అభ్యంతరాలను వివరిస్తూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ఇప్పటికే లేఖలు రాశామని మంత్రి తెలిపారు. కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్‌తో జరిపిన సంప్రదింపుల గురించి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదనలు తమ వద్దకు రాలేదని, ఒకవేళ వస్తే అన్ని నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్ట ప్రకారమే ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు" అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ఉల్లంఘనలను తాము రాసిన లేఖల్లో సమగ్రంగా వివరించామని తెలిపారు. చట్టవిరుద్ధమైన పనులకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని తాము భావించడం లేదని, ఒకవేళ తెలంగాణకు అన్యాయం జరిగితే మాత్రం ఎంతవరకైనా పోరాడతామని హెచ్చరించారు. "తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తాం. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని మంత్రి ఉద్ఘాటించారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ విషయంలో చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఆయన కోరారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 724 టీఎంసీలు కాగా, బీఆర్ఎస్ హయాంలో 1,254 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుంటే గత ప్రభుత్వం సహకరించింది" అని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేసిన వృధా ఖర్చును ఇతర కృష్ణా బేసిన్ ప్రాజెక్టులపై పెట్టి ఉంటే అవన్నీ పూర్తయ్యేవని అభిప్రాయపడ్డారు. "తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్ల రూ.68 వేల కోట్ల అదనపు భారం పడింది. ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా?" అని ఆయన ప్రశ్నించారు.

### బీఆర్ఎస్ పేరు మార్చిన రేవంత్..

## యాదగిరిగుట్ట వేదికగా కొత్త పేరు ప్రకటన

చెప్పినట్లే చేశామని గుర్తుచేశారు. భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయంలో పనులు చేపట్టామని అన్నారు. గత పదేళ్లలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రాజెక్టులు ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. ఇటీవల నా బర్త్ డే రోజున సంబురాలు చేసుకోకుండా.. మూసీ ప్రాంత ప్రజల కష్టాలు చూసేందుకు వచ్చాను.. వారి కష్టాలు చూసి చలించిపోయాం.. అందుకే మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని మాటిచ్చాం.. ఇచ్చిన మాట ప్రకారం పనులు ప్రారంభించామని అన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లపై మరో గుడ్ న్యూస్

గుజరాత్‌లో సబర్మతి, యూపీలో యమునా నదిని డెవలప్ చేసుకున్నారు.. తాము మూసీని డెవలప్ చేసుకుంటాం అనేసరికి ఏడ్చి గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. తెలంగాణను అభివృద్ధి చేసుకోవద్దా.. మేము ఇంకా ఎన్నాళ్లు ఈ మూసీ మురికిలో ఉండాలని అడిగారు. నల్లగొండ జిల్లా ప్రజల బాధలు బీఆర్ఎస్, బీజేపీ నేతలకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కాదు.. ఇప్పుడు అది డీఆర్ఎస్.. డీఆర్ఎస్ అంటే దయ్యాల రాజ్య సమితి అని తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. అలాంటి దయ్యాలను పొలిమేరల వరకు తరిమి కొట్టాలి. దానికి నల్లగొండ జిల్లా ప్రజల సహకారం కావాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అందరు కాంగ్రెస్ నేతలను 50 వేల పైచిలుకు మెజార్టీతో గెలిపించారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు.

## సింధూ జలాల కోసం పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి..

ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరుతూ పాకిస్థాన్ ఇప్పటివరకు నాలుగు సార్లు భారత్‌కు లేఖలు రాసింది. మే నెల ఆరంభంలో ఒక లేఖ పంపగా, 'ఆపరేషన్ సిందూర్' అనంతరం మరో మూడు లేఖలు పంపినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఈ లేఖలు పాకిస్థాన్ జలవనరుల శాఖ నుంచి భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు అందినట్లు సమాచారం. సింధూ నదీ జలాలను నిలిపివేస్తే తమ దేశంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని పాకిస్థాన్ తన లేఖల్లో ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖల సారాంశంగా తెలుస్తోంది. భారత జలశక్తి మంత్రిత్వ శాఖ ఈ లేఖలను ప్రోటోకాల్ ప్రకారం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు సమాచారం. అయితే, "రక్తం, నీరు రెండూ కలిసి ప్రవహించలేవు" అని ప్రధాని నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో స్పష్టం చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే కేవలం ఉగ్రవాదం, పీఓకే అంశాలపైనే ఉంటాయని భారత్ తేల్చిచెప్పింది.

## ఉత్తమ్ ఏం చెప్పినా అబద్ధమే.. హరీష్ ఆగ్రహం

సిద్ధిపేట, జూన్ 6: రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్దమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంగమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉగ్ర కుట్రలను సాగనివ్వం

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పహల్గామ్ దాడి ఘటనను, ఉగ్రవాదులకు బుద్ధి చెప్పిన 'ఆపరేషన్ సిందూర్'ను ఆయన గుర్తుచేశారు. "మన పొరుగున ఉన్న దేశం పర్యాటకానికి, మానవత్వానికి శత్రువులా వ్యవహరిస్తోంది. ఇక్కడి పర్యాటకాన్ని దెబ్బతీసి, పేదల జీవనోపాధిని దెబ్బతీయాలని చూస్తోంది" అని ప్రధాని అన్నారు. పహల్గామ్ దాడిలో ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన ఆదిల్ హుస్సేన్ అనే పోనీవాలాను ఆయన స్మరించుకున్నారు. "కుటుంబ పోషణ కోసం కష్టపడే ఆదిల్ హుస్సేన్‌ను కూడా ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై మా పోరాటం ఆగదు. పాకిస్థాన్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు తిప్పికొడుతూనే ఉంది. ఉగ్ర కుట్రలకు మేం దీటుగా సమాధానమిస్తున్నాం" అని మోదీ తెలిపారు. "కశ్మీర్‌లో పర్యాటకాన్ని నాశనం చేయాలనే దురుద్దేశంతో, దేశంలో అలజడి సృష్టించాలనే లక్ష్యంతోనే పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయకుల ప్రాణాలు తీశారు. దీనికి ప్రతీకారంగానే 'ఆపరేషన్ సిందూర్' ద్వారా మన సత్తా ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను మన బలగాలు నేలమట్టం చేశాయి. పాక్ నాయకత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు చేసినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరు" అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

### ఇంజినీరింగ్ అద్భుతం చినాబ్ వంతెన

"ఈఫిల్ టవర్ కంటే ఎత్తైన చినాబ్ వంతెనను మనం నిర్మించుకున్నాం. ఇది భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి, సంకల్పానికి ప్రతీక" అని ప్రధాని కొనియాడారు. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం ఒక ప్రధాన పర్యాటక ఆకర్షణగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఈ వంతెన నిర్మాణంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. అయినప్పటికీ, మాతా వైష్ణోదేవి ఆశీస్సులతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో కశ్మీర్ కూడా భారత రైల్వే నెట్‌వర్క్‌తో పూర్తిగా అనుసంధానమైంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రైలు ప్రయాణం అనేది ఇప్పుడు వాస్తవరూపం దాల్చింది. ఈ రోజు కోసం ఎన్నో తరాలు ఎదురుచూశాయి" అని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర విషయాన్ని ప్రధాని పంచుకున్నారు. "సీఎం ఒమర్ అబ్దుల్లా గారు 8వ తరగతి చదువుతున్నప్పటి నుంచే ఈ ప్రాజెక్ట్ గురించి కలలు కన్నారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ఆ కలను నెరవేర్చింది" అని మోదీ తెలిపారు. ఈ వంతెన ప్రారంభోత్సవం కశ్మీర్ అభివృద్ధిలో నవశకానికి నాంది పలుకుతుందని ఆయన అన్నారు.

## ముంబయిలా విశాఖ - లక్ష ఎకరాలు గుర్తించాలి

మొదటి పేజి తరువాయి

మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది.రాష్ట్ర పురోగతిలో కీలకం: 8 జిల్లాలతో విశాఖ ఎకనమిక్ రీజియన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ పరిధిలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, అల్లూరి, మన్యం ఇలా మొత్తం 8 జిల్లాల పరిధిలో ఎకనమిక్ యాక్టివిటీ పెరిగేలా ప్రాజెక్టులు నెలకొల్పాలన్నారు. వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు గుర్తించాలని అధికారులను సీఎం ఆదేశించారు. 36 వేల చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం, 15.5 మిలియన్ జనాభా కలిగివున్న విశాఖ రీజియన్‌లో ప్రస్తుతం 49 బిలియన్ డాలర్ల జీడీడీపీ నమోదవుతోందని, 2032 నాటికి 20 నుంచి 24 లక్షల మేర ఉద్యోగాలు పెరిగేందుకు అవకాశం ఉండటంతో ఈ ప్రాంతం రాష్ట్ర పురోగతిలో కీలకం కానుందన్నారు.7 గ్రోత్ డ్రైవర్లుగా ప్రణాళికలు: 6 పోర్టులు, 7 మాన్యుఫాక్చరింగ్ నోడ్లు, 17 మేజర్ వ్యవసాయ క్షేత్రాలు, 6 సర్వీస్ హబ్స్, 12 పర్యాటక హబ్స్‌తో విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. దీనిపై నీతి ఆయోగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పోర్టు, ఐటీ, వ్యవసాయం, పర్యాటకం, హెల్త్ కేర్, పట్టణీకరణ, మౌలికవసతుల కల్పన ఇలా 7 గ్రోత్ డ్రైవర్లుగా రూపొందించిన ప్రణాళికలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం అత్యంత ప్రాధాన్యమైన 41 ప్రాజెక్టులను చేపట్టాల్సి ఉందన్నారు.విశాఖ ఎకనమిక్ రీజియన్ ప్రణాళికలు అమలు చేయగలిగితే వచ్చే 7 ఏళ్లలో 7.5 లక్షల గృహాలు, 10,000 హోటల్ రూములు, 20 వరకు ఇన్నోవేషన్ సెంటర్లు వస్తాయని అధికారులు తెలిపారు. మరో 10 కాలేజీలు, 7,000 ఆస్పత్రి బెడ్స్, 20,000 హెక్టార్ల పరిధిలో పరిశ్రమలు, 80 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయ సముదాయం, 60 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో గోదాములు అదనంగా సమకూరతాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మూలపేట-విశాఖపట్నం, విశాఖపట్నం-కాకినాడ మధ్య బీచ్ రహదారులు నిర్మిస్తామని సీఎం తెలిపారు. వీటిని జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తామన్నారు.20 లక్షల మందికి 'వర్క్ ఫ్రమ్ హోమ్': సముద్ర తీరం సంపద నిలయమని, దానిని మరింత వినియోగించుకునేలా చూడాలని సూచించారు. పర్యాటకాన్ని పరిశ్రమగా గుర్తించామన్న సీఎం, నూతన పాలసీ పెట్టుబడిదారులకు ఎంతో అనుకూలమన్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా యువతకు నిరంతరాయంగా నైపుణ్య శిక్షణ అందిస్తామన్న చంద్రబాబు, వర్క్ ఫ్రమ్ హోమ్ - నాలెడ్జ్ ఎకానమి అవుట్ సోర్సింగ్ విధానాలు అవలంభిస్తున్నట్లు వెల్లడించారు. వర్క్ ఫ్రమ్ హోమ్ కింద 20 లక్షల మందికి అవకాశం కల్పించాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.2032 కల్లా 7 కొత్త రైల్వే ప్రాజెక్టులు: దేశంలోని టాప్ 3 స్టీల్ పరిశ్రమలతో స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దడం, అలాగే పెట్రో కెమికల్స్, గ్యాస్ గ్రిడ్, పోర్టుల అభివృద్ధి, పెట్రోకెమికల్స్-మెడికల్ టెక్, షిప్ బిల్డింగ్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, క్లీన్ టెక్, లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫాక్చరింగ్‌పై దృష్టి పెట్టాలని నిర్ణయించారు. వచ్చే 7 ఏళ్లలో ఐటీ రంగంలో కనీసం 4 నుంచి 5 లక్షల ఉద్యోగాల కల్పన జరగడం లక్ష్యంగా నిర్దేశించారు. డేటా సెంటర్లు, స్టార్టప్‌లు-ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న 4 రైల్వే ప్రాజెక్టులతో పాటు అదనంగా 2032 కల్లా మరో 7 కొత్త రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయనున్నారు. మాన్యుఫాక్చరింగ్ నోడ్స్, పోర్టులకు అనుకూలించేలా కొత్తగా 9 రోడ్డు ప్రాజెక్టులు చేపట్టనున్నారు. 2028-30 కల్లా 77 కిలో మీటర్ల మేర నిర్మించే వైజాగ్ మెట్రో ప్రాజెక్టుపై చర్చించారు. ఎవరి విద్యుత్ వాళ్లే ఉత్పత్తి చేసుకుంటే విద్యుత్ సరఫరా నష్టాలు అనేవి ఉండవని సీఎం అభిప్రాయపడ్డారు. ఈవీ వాహనాలకు అందరూ మళ్లితే రవాణా ఖర్చులు కూడా పూర్తిగా తగ్గిపోతాయన్నారు. సోలార్, విండ్ పవర్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ఇందుకుతగ్గ వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆశయం నెరవేరేందుకు నీతి ఆయోగ్ సహకారం కూడా కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 27.3 గిగావాట్లుగా ఉంది. రాష్ట్రంలో 2019లో 55.6 బిలియన్ యూనిట్లుగా ఉన్న విద్యుత్ డిమాండ్ 2025 నాటికి 69.7 బిలియన్ యూనిట్లకు చేరింది. ఇందులో పరిశ్రమలో రంగంలో 4.8 శాతం, గృహ వినియోగానికి 5.1 శాతం మేర డిమాండ్ పెరిగింది. వచ్చే ఏడాదికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 88.6 బి.యూ నుంచి 2035 నాటికి 163.9 బి.యూ.కు చేరుకోనుంది. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 2029 నాటికి 78.50 గిగావాట్ల సోలార్ విద్యుత్, 35 గిగావాట్ల విండ్, పంప్డ్ స్టోరేజ్ 22 గిగావాట్లు, గ్రీన్ హైడ్రోజన్ 1.50 ఎంఎంపీటీఏ, బ్యాటర్ స్టోరేజ్ 25 గిగావాట్లు, ఎథనాల్ 1,500 కేఎల్‌పీడీ, 5,000 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, 10,000 టీపీడీ బయో సీఎన్జీ-సీబీజీ లక్ష్యం. క్లీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి ఇప్పటిదాకా రూ.5.78 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీంతో 57.7 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం - నీతి ఆయోగ్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యం, సీఎస్ విజయానంద్, పాల్గొన్నారు.

## జైలు నుంచి బయటకు వచ్చి తొడగొట్టి చెప్పాను

మొదటి పేజి తరువాయి

పట్టుదలతో వారిని గద్దె దించడమే కాకుండా, ఆ కుర్చీలో కూడా కూర్చున్నాను. నా జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నాను. ఇకపై మీ (ప్రజలు) లక్ష్యాలను నెరవేర్చడానికే ఒక సోదరుడిగా కష్టపడతాను. నన్ను జైల్లో పెట్టిన వ్యక్తిని పడగొడతానని జైలు నుంచి బయటకు వచ్చిన రోజే తొడగొట్టి చెప్పాను" అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలో పర్యటించి, సుమారు రూ.1500 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. అదే సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి గురించి మాట్లాడుతూ, "యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు స్వేచ్ఛగా నిద్రించేలా, ఆటోలు యథావిధిగా నడిచేలా చర్యలు తీసుకుంటాం. యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిర్మాణానికి 60 కిలోల బంగారం కేటాయించాలని నిర్ణయించాం. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో తెలంగాణలో యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైటీడీఏ) ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను విశ్వవిద్యాలయ స్థాయికి అభివృద్ధి చేస్తాం" అని ముఖ్యమంత్రి వివరించారు. "ఎవరు అడ్డుపడినా మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతాం. నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. దేశంలో సబర్మతి, గంగా నదులను ప్రక్షాళన చేయగలిగినప్పుడు, మూసీ నదిని ఎందుకు శుద్ధి చేయకూడదు?" అని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం బెంగళూరు, చెన్నై, ఢిల్లీ నగరాలతో పోటీ పడదని, టోక్యో, న్యూయార్క్ నగరాలతోనే పోటీ పడి అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. "బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నవారా నన్ను ప్రశ్నించేది? వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని చెప్పి అక్కడి ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు" అని ఆయన ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాష్ట్ర బడ్జెట్ రూ.20 లక్షల కోట్లు ఉంటే, కేవలం రూ.2 వేల కోట్లతో పూర్తి చేయాల్సిన ఎస్సెల్బీసీ ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయారు. పదేళ్లలో ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. యాదగిరిగుట్టలో అపచారాలకు పాల్పడినందుకే బీఆర్ఎస్ పరిస్థితి ఇలా తయారైంది. మీరు చేసిన పాపాల వల్లే ఈ దుస్థితి వచ్చింది" అని సీఎం అన్నారు. "తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే స్వయంగా చెప్పారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. అది డీఆర్ఎస్.. అంటే దెయ్యాల రాజ్య సమితి. ఈ కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటాను. ఇందుకు పార్టీ కార్యకర్తల పూర్తి సహకారం కావాలి" అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఏఐలో నైపుణ్య శిక్షణ కోసం 'ఎన్ విడియా'తో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం

మొదటి పేజి తరువాయి



ఆవిష్కరణలు, నైపుణ్య అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) యూనివర్సిటీ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఏఐలో యువతకు నైపుణ్య శిక్షణ సహా ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించేలా ప్రపంచ ప్రఖ్యాత ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) కంప్యూటింగ్ సంస్థ "ఎన్ విడియా "తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉన్నత విద్య అధికారులు, ఎన్ విడియా ప్రతినిధులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా 10వేల మంది విద్యార్థులకు ఏఐలో నైపుణ్య శిక్షణ అందించనున్నారు. దీంతో పాటు 500 ఏఐ ఆధారిత స్టార్టప్ ల అభివృద్ధికి మద్దతు ఇవ్వనున్నారు. గతేడాది అక్టోబర్ లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. ఎన్ విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ తో ముంబైలో సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటుచేయబోయే ఏఐ యూనివర్సిటీకి సహకరించాల్సిందిగా కోరారు. ఇందుకు హువాంగ్ సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో ఎన్ విడియాతో ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది.

ఆంధ్రప్రదేశ్ ను ఏఐ పరిశోధనల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రముఖ ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాలతో రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు ఆధునిక ఏఐ నైపుణ్యాలను అందించనున్నారు. రాబోయే సంవత్సరాల్లో 10 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, 500 ఏఐ ఆధారిత స్టార్టప్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏఐ యూనివర్సిటీకి అత్యాధునిక కంప్యూటింగ్ వనరులు, సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్ లు, హార్డ్‌వేర్ సామర్థ్యాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. పరిశ్రమలు, ప్రభుత్వం, విద్యా రంగం మధ్య బలమైన భాగస్వామ్యానికి ఈ ఒప్పందం వేదికగా మారనుంది. విద్యార్థులకు ప్రాజెక్టులు, పరిశోధన, మార్కెట్ అవకాశాలు, మెంటార్‌షిప్ వంటి అనేక అవకాశాలను కల్పించనున్నారు. ముఖ్యంగా ఏఐ, స్టార్టప్‌ల అభివృద్ధికి ఇది బలమైన వేదికగా నిలవనుంది. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అడ్వాన్స్ ఏఐ రీసెర్చ్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ఒప్పందం కీలకమైన ముందడుగు కానుంది. ఈ కార్యక్రమంలో 'ఎన్ విడియా సౌత్ ఏసియా ఎండీ విశాల్ దూపర్, స్ట్రాటజిక్ బిజినెస్ డైరెక్టర్ గణేశ్ మహబాల, ఏవీపీ ప్రైమస్ పార్ట్ నర్ సుమన్ కసానా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఎస్ హెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అది బీఆర్ఎస్ కాదు, దెయ్యాల రాష్ట్రసమితి

మొదటి పేజి తరువాయి



సంక్షేమం గురించి ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మీద రేవంత్ విమర్శలు, సెటైర్లు సంధించారు. సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన అంశాల విషయానికొస్తే.. 'తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం. యాదాద్రి పేరుని యాదగిరిగుట్టగా మార్చాం. తిరుమల మాదిరిగా యాదగిరిగుట్ట అభివృద్ధి. టీటీడీ మాదిరిగా వైటీడీ ఏర్పాటు చేశాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపుర నిర్మాణం. కొండపై భక్తులు నిద్రించేలా, ఆటోలు నడిచేలా చేశాం. త్వరలో యాదగిరిగుట్ట ఆలయ కమిటీ ఏర్పాటు. స్థానిక విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి తీసుకెళ్తాం.' అని సీఎం చెప్పారు. గంధమల్ల ప్రాజెక్టును గతంలో ఎందుకు పూర్తిచేయలేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్, గత బీఆర్ఎస్ సర్కారుని నిలదీశారు. ఇంకా సభలో సీఎం ఏం మాట్లాడారంటే.. 'నల్లగొండ రైతుల కష్టాలు తీర్చుతాం. కమీషన్ల కోసమే గత ప్రభుత్వం కాళేశ్వరం కట్టింది. మూసీ ప్రక్షాళన చేసి చూపిస్తాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. పేదల ఇళ్లు కూలగొడుతున్నామంటూ విష ప్రచారం చేశారు. మూసీ నది ప్రక్షాళనను అడ్డుకుంటున్నారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం. సబర్మతి, గంగ నదులు ప్రక్షాళన చేస్తున్నప్పుడు.. మూసీ ప్రక్షాళన ఎందుకు చేయకూడదు?. మూసీ ప్రాంతంలో ప్రజల కష్టాలు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. నల్గొండ జిల్లా రైతులు బాగుపడకూడదనే కుట్ర. ని గత ప్రభుత్వం పట్టించుకోలేదు'. అని సీఎం రేవంత్ అన్నారు. అటు ప్రతిపక్షపార్టీ పైన సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. అది బీఆర్ఎస్ కాదు.. అది (దెయ్యాల రాజ్య సమితి)పార్టీ అంటూ రేవంత్ విమర్శలు చేశారు. 'లో దెయ్యాలు ఉన్నాయని కవితే అన్నారు. ఇంటి ఆడబిడ్డే దెయ్యాలు ఉన్నాయి అంటే నోరు విప్పని పరిస్థితి..కొరివి దెయ్యాలను తెలంగాణ పొలిమేర దాటేవరకు తరిమికొట్టాలి.. పదేళ్లపాటు తెలంగాణను దోచుకుతిన్నారు. బంగారు తెలంగాణ ముసుగులో బొందలగడ్డ చేశారు. తెలంగాణను బొందలగడ్డ చేసిన ప్రతి వెధవ మాట్లాడుతున్నాడు. తెలంగాణను రూ.8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో పడేశారు. పదేళ్లు దోచుకుతిన్న మీరా.. నన్ను ప్రశ్నించేది?. యాదగిరిగుట్టలో అపచారం వల్లే గత ప్రభుత్వం మూల్యం చెల్లించుకుంది. గతంలో చేసిన పాపాల వల్లే కిందపడి మక్కెలు ఇరగ్గొట్టుకున్నారు. వాసాలమర్రిని ఆదర్శ గ్రామం చేస్తామని చెప్పి ఇళ్లు కూల్చేశారు. ఎర్రవల్లికి రోడ్డు వేసుకునేందుకే వాసాలమర్రిని కూల్చేశారు' అని రేవంత్ విపక్ష బీఆర్ఎస్‌పై ధ్వజమెత్తారు.

# సంపాదకీయం

## యాభైయ్యేళ్ల ప్రుడెన్షియల్ కప్

అది జూన్ 7వ తేదీ 1975. లండన్‌లో క్రికెట్ ప్రపంచానికి మక్కాగా కొనియాడబడే లార్డ్స్ మైదానంలో ఉదయం పది గంటలకు భారత మీడియం పేసర్ మదన్‌లాల్, ఇంగ్లండ్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ జాన్ జేమ్సన్‌కు తొలి బంతిని విసిరాడు. అర్ధ శతాబ్దం క్రితం వేసిన ఆ తొలి బంతి, రెండవ బంతికి బ్యాట్స్‌మన్ తీసిన తొలి పరుగు ప్రపంచ కప్ క్రికెట్ చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి తెర లేపాయి. జూన్ 1975లో ఇంగ్లండ్ వేదికగా జరిగిన ప్రథమ క్రికెట్ ప్రపంచ కప్ టోర్నమెంట్%-% ప్రుడెన్షియల్ కప్ పోటీగా కూడా ప్రసిద్ధమైంది. ఆ టోర్నమెంట్‌లో తొలి మ్యాచ్ ఇంగ్లండ్%-%ఇండియాల మధ్య జరిగింది. క్రికెట్ చరిత్రను మలుపు తిప్పిన ఆ టోర్నమెంట్‌కు ఏభై ఏళ్ళు నిండిన సందర్భంగా దాని విశేషాలను ఒక్కసారి సింహావలోకనం చేసుకోవలసిన అవసరం ఉంది. ఈఎస్‌పిఎన్, క్రిక్‌ఇన్ఫోలో 'ది బర్త్ ఆఫ్ ది వరల్డ్ కప్' వ్యాసంలో మార్టిన్ విలియమ్‌సన్ 1975 ప్రుడెన్షియల్ క్రికెట్ ప్రపంచ కప్ పోటీల నేపథ్యాన్ని చక్కగా వివరించాడు. 1972 లోనే ఐసీసీ వార్షిక సమావేశంలో ప్రపంచ కప్ పోటీల ప్రతిపాదన సాధ్యాసాధ్యాలు పరిశీలించడానికి నియమితమైన కమిటీ, అప్పటికి క్రికెట్ సంబంధాలు లేని భారత్, పాకిస్థాన్ల అంగీకారం లభించగానే పనులు మొదలుపెట్టింది. ఆ సమావేశంలోనే టెస్ట్ అండ్ కౌంటీ క్రికెట్ బోర్డు (టీసీసీబీ) టెస్ట్ క్రికెట్‌లో అనధికార హోదా కలిగిన శ్రీలంకను, నాలుగు తూర్పు ఆఫ్రికా దేశాలైన ఉగాండా, కెన్యా, టాంజానియా, జాంబియాల సంయుక్త జట్టైన తూర్పు ఆఫ్రికాను పోటీలో భాగస్వాములను చేయడానికి నిర్ణయించింది. ఈ నిర్ణయంతో ఎనిమిది దేశాలు టోర్నమెంట్‌లో పాల్గొనడానికి మార్గం సుగమమయ్యింది. ఈ టోర్నమెంట్‌కు 'ప్రుడెన్షియల్ అష్యురెన్స్' (ఆర్థిక సేవల సంస్థ) లక్ష పౌండ్ల ఆర్థిక సహాయాన్ని చేసి ప్రాయోజిత సంస్థగా వ్యవహరించింది. టోర్నమెంట్ వల్ల ఆదాయం రెండు లక్షల పౌండ్లు రాగా, ఒక్క ఫైనల్ మ్యాచ్ నుంచే అరవై ఆరు వేల పౌండ్ల లాభం వచ్చింది. మ్యాచ్ నిడివి 60 ఓవర్లు కాగా, బాట్స్‌మన్ తల పైనుండి దూసుకువెళ్ళే బంతి వైడ్‌గా పరిగణించాలన్న నిబంధనలు జోడించబడ్డాయి. అప్పటికింకా పిచ్‌కు ముప్పయ్ గజాల లోపు ఫీల్డర్‌ల సంఖ్యపై ఆంక్షలు లేవు. మొదటి మ్యాచ్‌లో ఇంగ్లండ్%-% భారత్ తలపడ్డాయి. ఎస్. వెంకటరాఘవన్, మైక్ డెన్నిస్ కెప్టెన్లు. లక్షలాది భారత క్రికెట్ అభిమానులు బీబీసీ రేడియో కామెంట్రీకి చెవులనప్పగించారు. ఇంగ్లండ్ భారీ స్కోర్ (334%-%4)లో డెన్నిస్ అమిస్ ప్రపంచ కప్ తొలి శతకాన్ని (137) నమోదు చేసాడు. సమాధానంగా భారత జట్టు 60 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసి ఘోరంగా ఓడిపోయింది. ఈ ఓటమికి తోడు భారత దిగ్గజ బాట్స్‌మన్ సునీల్ గవాస్కర్ 174 బంతులతో 36 పరుగులే చేసి ఓటమికే మచ్చ తెచ్చాడు. భారత ప్లేయర్లే కాక ప్రేక్షకులు, ఇతర దేశాల ప్లేయర్లు కూడా అతని విచిత్ర వైఖరికి విస్తుబోయారు. తనకు కెప్టెన్సీ దక్కలేదన్న ఉక్రోషంతోనే ఆ విధంగా బ్యాటింగ్ చేసాడనే విమర్శ క్రీడాప్రపంచంలో మారుమోగింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా భారత్ పేలవంగా ఆడి ఓడింది. పసికూనలయిన ఈస్ట్ ఆఫ్రికాపై మాత్రం విజయం సాధించింది. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగిన ఈ పోటీ నుంచి సెమీఫైనల్‌కు చేరకుండానే భారత్ నిష్క్రమించింది. జూన్ 7 నుంచి 21 వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ టోర్నమెంట్‌లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, ఇంగ్లండ్, న్యూజిలాండ్ హోరాహోరీగా పోరాడాయి. బాహుబలుల్లాంటి బ్యాట్స్‌మెన్‌లైన క్లైవ్ లాయిడ్, కాళీచరణ్, కన్‌హాయ్, ఫ్రెడ్రిక్స్, గ్రెగ్ ఛాపెల్, ఇయాన్ ఛాపెల్, డెన్నిస్ అమిస్, టోనీ గ్రెయిగ్, మజీద్ ఖాన్, అసిఫ్ ఇక్బాల్, జహీర్ అబ్బాస్, గ్లెన్ టర్నర్‌లుబీ బడబాగ్నుల్లాంటి ఆండీ రాబర్ట్స్, డెనిస్ లిల్లీ, జెఫ్ థామ్సన్, గిల్మోర్, రిచర్డ్ హ్యాడ్లీ, సర్ఫరాజ్ నవాజ్, జాన్ స్నోలుబీ స్పిన్ మాంత్రికులైన గిబ్స్, బేడీ, అండర్‌వుడ్‌లుబీ అలాగే వికెట్ కీపర్‌లైన రాడ్నీ మార్ష్, డెరెక్ మర్రే, వసీం బారి, అలెన్ నాట్‌లు తమ ప్రతిభా పాటవాలతో క్రికెట్ ప్రపంచాన్ని అలరించారు. ఐదు రోజుల టెస్ట్ నుంచి ఒక రోజు పరిమిత ఓవర్ల మ్యాచ్ వైపు ప్రస్థానానికి తొలి మెట్టయిన ఈ టోర్నమెంట్‌ను ప్రత్యక్షంగా లక్ష ఏభై ఆరు వేల మంది తిలకించగా, టీవీ%-% రేడియోల ద్వారా కన్నవారు, విన్నవారు కనీసం కోటి మంది ఉంటారని కొన్ని వర్గాల అంచనా. జూన్ 21న లార్డ్స్‌లో అంతిమ విజయం కోసం వెస్టిండీస్, ఆస్ట్రేలియా కొదమసింహాల్లా తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ త్వరితగతినే మూడు వికెట్లు కోల్పోగా, కళ్లజోడు ధరించిన కెప్టెన్ క్లైవ్ లాయిడ్ ప్రళయకాల రుద్రుడిలా విజృంభించి 85 బంతుల్లో 102 పరుగులు చేసి నాయకత్వ పటిమను రుజువు చేసుకున్నాడు. అతను లిల్లీ బౌలింగ్‌లో హుక్ చేసిన సిక్సర్‌ను నేటికీ క్రికెట్ అభిమానులు మరచిపోలేదు. 291 పరుగుల లక్ష్యంతో దిగిన ఆస్ట్రేలియా బాట్స్‌మన్‌లు విజయం వైపు దూసుకువెళుతున్న ప్రతిసారి రిచర్డ్స్ గురిచూసి విసిరిన బంతులు వికెట్లను తాకి రనౌట్ కావడం ఆ జట్టు దురదృష్టానికి తార్కాణం. చివరి వరకూ థామ్సన్ లిల్లీలు పోరాడినా, 17 పరుగుల తేడాతో ఓటమి తప్పలేదు. ఆ మ్యాచ్ జరుగుతున్నంత సేపూ ప్రేక్షకుల్లో నల్లజాతి వారి ఆనందానికి హద్దులు లేవు. లాయిడ్ అవుట్ అయి వెనుదిరుగుతుంటే యావత్ ఆస్ట్రేలియా ఆటగాళ్లు చప్పట్లతో ఆయనను అభినందించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన మ్యాచ్ రాత్రి 8.43 గంటలకు ముగిసింది. సంవత్సరంలో అత్యంత సుదీర్ఘ పగటికాలం నాడు (జూన్ 21) క్రికెట్ చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన మ్యాచ్ జరగడం విశేషమే. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా, విజేత జట్టు కెప్టెన్‌గా ఆరడుగుల మూడించుల గ్రానైట్ విగ్రహం లాంటి క్లైవ్ లాయిడ్, ప్రిన్స్ ఫిలిప్ నుంచి అందుకున్న

# ప్రాణాంతక నిర్లక్ష్యం



హద్దులెరుగని అభిమానం, నిర్వాహకుల అంతులేని నిర్లక్ష్యం, తన బాధ్యతేమిటో పూర్తిగా మరి చిన ప్రభుత్వం... వెరసి బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బుధవారం సాయంత్రం 11 నిండు ప్రాణాలు బలయ్యాయి. మరో 50 మంది గాయాలపాలై ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటుండగా, అందులో అయిదుగురి స్థితి ఆందోళనకరంగా ఉన్నదంటున్నారు. దుర్మరణం పాలైన వారిలో ఎక్కువమంది టీనేజ్ వయస్కులు. ఎంతో భవిష్యత్తుగల యువత ప్రాణాలు ఇలా హఠాత్తుగా కడతేరిపోవటం వారి తల్లిదండ్రులకూ, తోబుట్టువులకూ మాత్రమే కాదు... సమాజం మొత్తానికి తీవ్ర దుఃఖం కలిగించే అంశం. ఒక కథనం ప్రకారం ఈ కార్యక్రమానికి రాయల్ చాలెంజెర్స్‌బెంగళూరు(ఆర్‌సీబీ), కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ), డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థల్లో ఏ ఒక్కరూ అనుమతి తీసుకోలేదు! ఇంతకన్నా దారుణం ఉంటుందా? ఇప్పుడు సిటీ పోలీసు కమిషనర్‌నూ, డెప్యూటీ కమిషనర్‌నూ సస్పెండ్ చేశామంటున్నారు. మంచిదే. ఇతరుల మాటేమిటి? సెలబ్రిటీలు వచ్చినప్పుడూ, రాజకీయ సభలప్పుడూ, మతసంబంధ ఉత్సవాల సంద ర్భాల్లో భారీయెత్తున జనం గుమిగూడటం... తొక్కిసలాటలు, మరణాలు రివాజుగా మారాయి. కానీ ప్రభుత్వాలు, పోలీసులు నేర్చుకున్నదేమీ ఉండటం లేదని ఇవి పునరావృతం అవుతున్న తీరు చూస్తే తెలుస్తుంది. ఈ ఏడాది జనవరి మొదట్లోనే తిరుపతిలో టీటీడీ నిర్వాకం కారణంగా తొక్కి సలాటకు ఆరుగురు బలయ్యారు. ఆ నెలాఖరులో ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా వద్ద ఇలాంటి దుర్ఘటనలోనే 30 మంది చనిపోయారు. ఆ మరుసటి నెలలో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట వల్ల 18 మంది కన్నుమూశారు. ఎన్ని ప్రాణాలు పోతే ప్రభుత్వాలు మేల్కొంటాయి? సామాజిక మాధ్యమాల ప్రభావమేమిటో అందరికీ తెలుసు. వాటిల్లో ఆ కార్యక్రమం గురించి ఆర్‌బీసీయే విస్తృత ప్రచారం చేసింది. తామున్నచోటికి అభిమాన ఆటగాళ్లు రాబోతున్నారని యువత ఉవ్విళ్లూరటం అసాధారణమేమీ కాదు. మన దేశంలో క్రికెట్‌కు మరే క్రీడకూ లేనంత ఆకర్షణ ఉంది. విరాట్ కోహ్లీ వస్తున్నాడంటే అది మరిన్ని వందల రెట్లు పెరుగుతుంది. ఇవి చాలవా పకడ్బందీ ముందస్తు ఏర్పాట్లు చేసుకోవటానికి? నిజానికి బెంగళూరు, దాని శివారు ప్రాంతాల్లో మంగళవారం రాత్రి నుంచే అభిమానుల కోలాహలం మొదలైందని, బుధవారం ఉదయం నుంచి అది క్రమేపీ పెరుగుతూ పోయిందని మీడియా కథనాలు చెబుతున్నాయి. ఇదంతా గమనించాక సాయంత్రం కార్యక్రమానికి అభిమానులు పోటెత్తుతారన్న అంచనా వుండొద్దా? బుధవారం వీధులన్నీ కిక్కిరిసిన వైనం గమనించి క్రికెటర్ల ర్యాలీని రద్దుచేసి కూడా 35,000 మందికి మాత్రమే సరిపడే స్టేడియంలో వేడుకలు సజావుగా ముగుస్తాయని ఎలా అనుకోగలిగారు? అందులోనూ ఈ కార్యక్రమానికి టిక్కెట్ విక్రయాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ లేవు. మొత్తానికి స్టేడియంకు వెళ్తే తమ అభి మాన క్రికెటర్లనూ, వారు గెల్చుకున్న కప్పునూ స్వయంగా చూడొచ్చన్న సందేశం ప్రచారమైంది. పర్యవసానంగా నియంత్రణకు అందని రీతిలో లక్షల సంఖ్యలో అభిమానులు గుమిగూడారు.కార్యక్రమం కోసం 5,000 మంది పోలీసులను మోహరించామని, అయినా ఈ విషాదం చోటు చేసుకున్నదని కంటతడి పెడుతూ కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ చెప్పారు. పోలీసులు తమ శాయశక్తులా విధులు నిర్వర్తించారని, దాదాపు మూడు లక్షలమంది రావటంతో విఫల మయ్యామని ఆయన వివరించారు. కానీ ఆ తర్వాత కొన్ని గంటలకే భద్రతా ఏర్పాట్ల కోసం 1,000 మంది పోలీసుల్ని రంగంలోకి దించామని ప్రభుత్వ న్యాయవాది రాష్ట్ర హైకోర్టులో చెప్పారు. ఇది ప్రభుత్వ యంత్రాంగంలో నెలకొన్న అయోమయాన్ని సూచిస్తోంది. అసలు ఆ వేయి మందైనా ఉన్నారా అనే సంశయాన్ని కలగజేస్తోంది. ప్రత్యక్ష సాక్షులైతే పోలీసుల సంఖ్య మొదటి నుంచీ తక్కువేనంటున్నారు. ఇంతమంది గుమిగూడే సందర్భాల్లో జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎంఏ) సలహా తీసుకోవాలి. కానీ అదీ జరిగినట్టు లేదు. అసలు ఎవరు ఏ గేటువైపు వెళ్లాలో, ఎవరెక్కడ కూర్చోవాలో సూచించే బోర్డులు లేవు. మహిళలు, పిల్లల కోసమైనా విడిగా ప్రవేశద్వారం ఉండాలని నిర్వాహకులకు తోచలేదు. అభిమానుల్ని క్యూలో నియంత్రించేవారూ లేరు, పకడ్బందీ బ్యారికేడ్లూ లేవు. ఉన్న కొన్ని బ్యారికేడ్లూ తొక్కిసలాటలో ధ్వంసమయ్యాయి. ఇన్ని లోపాలు పెట్టుకుని ఊహించని స్థాయిలో జనం వచ్చిపడటంవల్లే ఇదంతా జరిగిందని చెబితే సరిపోతుందా? అసలు ఫైనల్ మ్యాచ్ జరిగిన 24 గంటలలోపే క్రికెటర్లకు నగరంలో సన్మానం చేయాలన్న తొందరెందుకు? అందుకోసం ఒకటి రెండు రోజుల వ్యవధి తీసుకుంటే జరిగే నష్టమేమిటి? జనం వేలంవెర్రిగా అభిమానించే క్రికెటర్లు వస్తున్నప్పుడూ, వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించాలనుకున్నప్పుడూ తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం వుంటుందన్న అంచనా లేకపోవటం సహించరానిది. అప్పుడెప్పుడో ఆఫ్రికా దేశాల్లోనూ, వర్తమానంలో పాలస్తీనాలోనూ రోజుల తరబడి పస్తులుండి అనుకోకుండా ఆహార పదార్థాలతో వచ్చిన వ్యాన్ కోసం జనం ఎగబడి తొక్కిసలాటలు చోటుచేసుకున్న ఉదంతాలున్నాయి. ప్రాణాలు నిలుపుకోవా లన్న వారి తాపత్రయాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ వెర్రి అభిమానం కోసమో, విశ్వాసాల కోసమో ఎగబడటం, ప్రాణాలు కోల్పోవటం, ప్రభుత్వాలు తమ బాధ్యతేమీ లేదన్నట్టు ప్రవర్తించటం, మళ్లీ మరో విషాదం చోటుచేసుకునేవరకూ అంతా సవ్యంగా వున్నట్టు నటించటం ఎంతకాలం? కనీసం ఈ ఉదంతమైనా దేశంలో అందరి కళ్లూ తెరిపించాలి. ఇలాంటివి జరగనీయరాదని సంకల్పించాలి.

# స్థానిక ఎన్నికల్లో.. బీసీ రిజర్వేషన్ అమలు పరుస్తుందా?




భారతదేశంలో మెజార్టీలుగా ఉన్న బీసీలకు.. 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో జనగణనతో పాటు కులగణన చేస్తామన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని చూసి ఎన్నో ఏండ్ల కల నెరవేరుతోందని ఆనందపడాలో? తెలంగాణ రాష్ట్రంలో వడ్డించిన విస్తరిలా ముందున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు గ్రహణం పడుతుందని ఆందోళన చెందాలో? అర్థం కావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో వారిలో ఒక పక్క ఆనందం.. మరో పక్క ఆందోళన ఉంది.

### పర్యావరణంపై ప్రజలకు అప్పుడున్నా కమిట్‌మెంట్ ఇప్పుడేది?

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులకు తెలంగాణ శాసనసభ ఆమోదం లభించింది. ఈ బిల్లు ద్వారా విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 % రిజర్వేషన్ కల్పించేందుకు అవకాశం ఉంటుంది. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే బిల్లును సైతం అసెంబ్లీ ఆమోదం తెలిపి పార్లమెంట్‌కు పంపింది.

### సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా?

### కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో..

తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల స్థాయి బీసీ నాయకులు ఆశల పల్లకిలో ఊగుతున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏండ్లుగా బీసీలు డిమాండ్ చేస్తున్నందుకుగానూ జన గణనలో కులగణన చేస్తామని ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ ప్రకటన వల్ల ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలవుతాయా? జనగణనలో కులగణన పూర్తయ్యే వరకు బీసీలు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆగాల్సిందేనా? అనేది అర్థం కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కుల గణన పూర్తయ్యే రాష్ట్రం పంపిన ఆ బిల్లును ఆమోదించకపోతే 42 శాతం బీసీ రిజర్వేషన్లకు గ్రహణం పతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నలుగా ముందున్నాయి.

### లైక్ చేసినా వీసా రద్దు.. ఇదేనా అమెరికా న్యాయం?

### రిజర్వేషన్ తగ్గించడంతో..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. కానీ 2019లో ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థలలో ఇచ్చే రిజర్వేషన్లను 16 శాతం నుండి 27.21 శాతానికి పెంచింది. అ సమయంలోనే హైకోర్టు వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టాలని ఆదేశించడంతో అప్పటి ప్రభుత్వం ఆఘమేఘాల మీద ఆర్డినెన్స్ జారీ చేసి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదనే సాకుతో బీసీల రిజర్వేషన్లు 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించి ఎన్నికలు జరిపింది. దీంతో బీసీలు మూడు నాలుగు జడ్పీ చైర్మన్, ఐదు ఆరు మునిసిపాలిటీ చైర్మన్ రిజర్వ్ స్థానాలు, పదుల సంఖ్యలో జడ్పీటీసీ, ఎంపీపీ రిజర్వ్ స్థానాలు, వందల సంఖ్యలో ఎంపీటీసీ, సర్పంచ్, కౌన్సిలర్ రిజర్వ్ స్థానాలు, వేల సంఖ్యలో వార్డ్ మెంబర్ రిజర్వ్ స్థానాలు కోల్పోయారు.

### ఇలాంటి జీవితం... ఎప్పటికీ ఖాళీ గ్లాసే

### 2018 చట్ట ప్రకారం ఎన్నికలు జరిపితే..

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్ట ప్రకారం కుల గణన పూర్తిచేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఖరారు చేస్తూ బిల్లులు ఆమోదించి కేంద్రానికి పంపింది. పార్లమెంటు ఈ బిల్లులను ఆమోదించి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చినట్లయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవి. కానీ కులగణన డిమాండ్ దేశవ్యాప్తంగా ఎక్కువ అవుతుండటంతో జనగణనలో కులగణన చేపడతామని కేంద్రం ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్ర శాసనసభ పంపిన బిల్లును అంగీకరించడం దాదాపు అసాధ్యమేనని అంటున్నారు విశ్లేషకులు.. కేంద్రం ఆ బిల్లులను ఆమోదించకపోవడం అదే సమయంలో స్థానిక సంస్థల కాలం పూర్తయి చాలాకాలం కావస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు ప్రస్తుత చట్టం ప్రకారం పెట్టాలా? లేదా కొత్త చట్టాన్ని తీసుకురావాలా? అనే సంశయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత పంచాయతీ రాజ్ 2018 చట్టం ప్రకారం బీసీలకు 22 శాతం రిజర్వేషన్‌తో ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు ఆయా పదవులు నష్టపోవాల్సి వస్తుంది.

### రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లాల్సిందే..

అందుకే కులగణన చేసిన ఘనత గల రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ప్రస్తుత పద్ధతి ప్రకారం ఎన్నికలకు వెళ్లరాదు. శాసనసభ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి పార్లమెంటుకు పంపింది కాబట్టి 42% బీసీ రిజర్వేషన్లతో కూడిన ఆర్డినెన్స్ జారీచేసి ఎన్నికలు నిర్వహిస్తే అటు బీసీలకు ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రయోజనం చేకూరుతుంది. ఎవరైనా కోర్టుకు వెళ్లినా రాజ్యాంగబద్ధంగా ప్రక్రియ నిర్వహించారు కాబట్టి కోర్టులు 42 శాతం రిజర్వేషన్లను ఆమోదించవచ్చు. ఒకవేళ ఆమోదించకపోయినా అది ప్రజల ముందు ప్రశ్నగా నిలుస్తుంది. బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకపోవడానికి కారకులు ఎవరో ప్రజలే నిర్ణయించుకుంటారు. ప్రజా క్షేత్రంలో వారికి తగిన గుణపాఠం నేర్పుతారు. ఏదేమైనా చాలా కాలంగా ఉన్న జనగణనలో కులగణన డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం అంగీకరించినప్పటికీ క్రెడిట్ అంతా తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. ప్రస్తుతం 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తే ఆ క్రెడిట్ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. ఒకవేళ 42% బీసీ రిజర్వేషన్లు అమలు కాకుంటే చిత్తశుద్ధి గల రాజకీయ పార్టీలు బీసీలకు 42 శాతం స్థానాలు కేటాయించాలి. లేదంటే బీసీ సమాజం ముందు ఆయా పార్టీలు దోషులుగా నిలబడాల్సి వస్తుంది.

# పర్యావరణంపై ప్రజలకు అప్పుడున్నా కమిట్‌మెంట్ ఇప్పుడేది?



అరిటాకులో అన్నం తిని ఎన్నాళ్లయింది. పాతిక ముప్పయ్యేళ్ల క్రితం వరకూ పండ గొచ్చినా పబ్బమొచ్చినా ఎలా తినేవాళ్లు .. ఓ లేత అరటి ఆకులో.. వేడివేడి అన్నం, వంటకాలు వడ్డించేవారు. కమ్మటి నెయ్యితో ఆ వంటకాల గుబాళింపు.. అన్నం ఆవిరితో కలిసి జిహ్వ లేచొచ్చేది. అరిటాకులోని ఔషధీయ గుణాలు కలగలిసి.. అన్నం అమృతంలా ఉండేది. కానీ ఇప్పుడు ఏం జరుగుతోంది..

### స్థానిక ఎన్నికల్లో.. బీసీ రిజర్వేషన్ అమలు పరుస్తుందా?

ఏ పెళ్లికి వెళ్లినా ప్లాస్టిక్ ప్లేట్లలోనే భోజనాలు! ఉల్లిపొర కాగితంలా ఉండే ప్లాస్టిక్ కప్పులోని గులాబ్ జామ్ పాకం తుస్సుమని మీద పడకుండా జాగ్రత్తగా తినాలి. ఎవరు తోసేస్తారో అన్న భయంతో ప్లాస్టిక్ గ్లాసులోని నీళ్లను గబా గబా తాగేయాలి. సాయంత్రానికి ఫంక్షన్ హాల్ నుంచి ట్రక్కు నిండా ప్లాస్టిక్ వ్యర్థాలు వెళ్తుంటే నిట్టూర్చాలి. ఇలా ఇంతవరకూ ప్లాస్టిక్‌ను ప్రేమించింది చాలు, ప్లాస్టిక్కు ఇకనైనా బ్రేకప్ చెప్పండి..! పర్యావరణ వారోత్సవాల సందర్భంగా 'బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్' అని నినదించండి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కి నో చెప్పండి.

### సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా?

### చేతి సంచులు వాడిన తరమెక్కడ?

ఇప్పుడంటే ప్లాస్టిక్ బ్యాగ్‌లు వచ్చాయి కానీ నాన్న తరం వరకూ చేతి సంచులు వాడలేదా? రోజూ గుడ్డ సంచిలో కూరలు తెచ్చుకోలేదా? కిరాణం నుంచి బియ్యం వరకూ గోనె సంచుల్లో మూటగట్టి ఇంటికి తేలేదా? అవన్నీ పాత కాలం అలవాట్లు కాదు! ప్రకృతి మీద ప్రేమ! పుట్టిన నేల పది కాలాలు పచ్చగా ఉండాలన్న తపన!! కానీ ఇప్పుడేం జరుగుతోంది డజను అరటిపళ్లు కొని కవర్ ఇవ్వకపోతే కస్సు మంటారు. షాపింగ్‌కి వెళ్లినప్పుడల్లా ఐదు రూపాయలు పెట్టి ప్లాస్టిక్ కవర్లు కొంటారు.. ఇక ప్రయాణాల్లో, రెస్టారెంట్లలో కొనే డిస్పోజబుల్ వాటర్ బాటిళ్లకు లెక్కేలేదు. పాలు, నీళ్లు, కిరాణా, ఆహార పొట్లాలు, మందులు, చివరకు గుళ్లో ప్రసాదాలకు కూడా పాలిథిన్ క్యారీ బ్యాగులు ఉండాల్సిందే! రోజులో ఓ గంట కాలుష్యానికి దూరంగా ఉండండి అన్న సందేశంతో ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది అనేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను భారత్ నిర్వహిస్తోంది.

### లైక్ చేసినా వీసా రద్దు.. ఇదేనా అమెరికా న్యాయం?

### ప్లాస్టిక్ నిషేధం అంత కష్టమా?


ఈ నేపథ్యంలో.. ఒకసారి వాడి పడేసే (డిస్పోజబుల్) ప్లాస్టిక్‌పై విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కేంద్రం ఆదేశించింది. 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్లపై 2016 లోనే దేశమంతా నిషేధం విధించినప్పటికీ అమలు చేయడం లో రాష్ట్రాలు విఫలమవుతున్నాయి. తాజాగా జమ్మూ, కశ్మీ ర్, మహా రాష్ట్రాలతో సహా దేశంలో 25 రాష్ట్రాలు కేంద్ర పాలిత పాలిథిన్ క్యారీ బ్యాగులను పూర్తిగానో పరోక్షంగానో నిషేధించాయి. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం చూపించలేక పోవడంతో చిన్న వ్యాపారుల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అయితే సంకల్పం గట్టిదైతే ప్లాస్టిక్ నిషేధం అమలు కష్టం కాదని పర్యావరణ వేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

### ఇలాంటి జీవితం... ఎప్పటికీ ఖాళీ గ్లాసే

### సుస్థిర ధరిత్రిని నిర్మిద్దాం

ప్రకృతి లేనిదే జీవకోటి మనుగడ లేదన్న వాస్తవాన్ని తెలుసుకోవడానికి దగ్గరై సంరక్షణ చర్యలు చేపట్టడం, ప్రకృతితో పూర్తిగా మమేకం కావడం. సుస్థిర విద్య అభ్యసన, చర్యలను నిజాయితీగా వ్యక్తిగత శ్రద్ధలతో ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా మాత్రమే ఈ పర్యావరణ సమస్యలు పరిష్కరించుకొని, తద్వారా మనల్ని మనం, ధరిత్రిని కాపాడుకోగలం. పచ్చని చెట్లు, గలగల పారే సెలయేర్లు, పక్షుల కిలకిల రాగములు, స్వచ్ఛమైన గాలి, కాలనుగుణంగా వచ్చే వర్షాలు ఇవి ప్రకృతి మానవునికై ప్రసాదించిన వరాలు.. కానీ మానవులు ఈ అందమైన ప్రకృతిని తన స్వలాభం కోసం తాత్కాలిక ప్రయోజనాల కోసం విచక్షణారహితంగా ప్రకృతి వనరులను ఉపయోగిస్తూ నాశనం చేస్తున్నారు. రాబోయే కాలంలో ఈ సమస్య ఇలాగే కొనసాగితే మానవుని మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. ఇప్పటికైనా మేల్కొని ప్లాస్టిక్ భూతం నుండి మన భూమిని కాపాడుకుందాం రండి! మనసారా చేయి చేయి కలపండి!! ప్రకృతిని సంరక్షించి, కాపాడి దానిలో సేదతీరుదాం. భూగోళాన్ని 'సుస్థిర ధరిత్రిని చేద్దాం. హాయిగా జీవిద్దాం. భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందిద్దాం.

## వావ్.. తిన్న తర్వాత నడిస్తే ఇన్ని లాభాలా.? వెంటనే మొదలు పెట్టేయండి మరీ..!



ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. భోజనం చేసిన తర్వాత చాలామంది నిద్రపోతుంటారు..కానీ, ఇది మంచి అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు నడిస్తే ఆరోగ్య ప్రయోజనాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు. భోజనం తర్వాత నడక బరువు తగ్గడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తిన్న వెంటనే నడవడం వల్ల క్యాలరీలు తగ్గిపోతాయి. ఇలా చేయడం వల్ల బరువు పెరగకుండా ఉంటారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది గుండెను బలపర్చడమే కాకుండా హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. జీర్ణ ఆరోగ్యం కూడా బాగుంటుంది పోషకాలు అందుతాయి. తిన్న తర్వాత నడవడం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. షుగర్ కూడా హఠాత్తుగా పెరగకుండా ఉంటుంది. తిన్న తరువాత వాకింగ్ చేయటం వల్ల ఆహారం కూడా తేలిగ్గా జీర్ణం అయిపోతుంది. రక్త ప్రసరణ కూడా మెరుగవుతుంది. తద్వారా మీ గుండె ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు.

## బీర్, విస్కీ తాగుతూ ఇలాంటి ఫుడ్ తింటున్నారా..? అయితే, మీ ఆరోగ్యానికి యమ డేంజర్..



మద్యం తాగుతూ ఏదో ఒక మంచింగ్ తీసుకోవటం కూడా దాదాపు అందరూ చేస్తుంటారు. అలా తాగుతున్న సమయంలో తినకూడని ఆహారాలు తినడం వల్ల అనేక రకాల ఇబ్బందులు పడుతుంటారు.. అయితే, మద్యం తాగుతూ కొన్ని ఆహారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగేటప్పుడు మంచింగ్‌లో ఎలాంటి పదార్థాలు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. ప్రస్తుత రోజుల్లో మద్యం అలవాటు ఒక స్టేటస్ సింబల్‌గా భావిస్తుంటారు చాలా మంది. పార్టీలు, విందు, వినోదం, విషాదం సందర్భం ఏదైనా సరే..ముందు మందు ఉండాల్సిందే. మద్యం అలవాటు అనేది ఇప్పుడు చాలా మందికి ఒక సాధారణ అలవాటుగా మారిపోయింది. అయితే, మద్యం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలుసు. అయినా చాలా మంది దీనికి బానిసలుగా మారుతున్నారు. ఇకపోతే, మద్యం తాగుతూ ఏదో ఒక మంచింగ్ తీసుకోవటం కూడా దాదాపు అందరూ చేస్తుంటారు. అలా తాగుతున్న సమయంలో తినకూడని ఆహారాలు తినడం వల్ల అనేక రకాల ఇబ్బందులు పడుతుంటారు.. అయితే, మద్యం తాగుతూ కొన్ని ఆహారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగేటప్పుడు మంచింగ్‌లో ఎలాంటి పదార్థాలు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించే సమయంలో కొందరు పాలు తాగుతూ ఉంటారు. నిజానికి ఇలా చేయడం అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరికొంతమంది పాలతో తయారు చేసిన పదార్థాలను కూడా తింటూ ఉంటారు. ఇలాంటివి తినడం కూడా ఆరోగ్యానికి మంచికాదని నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగుతున్న సమయంలో ఇలాంటివి తినటం మానుకోవాలని చెబుతున్నారు.

## గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ముత్తుముల

### నియోజకవర్గ ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులుండాలని కాంక్ష.



గిద్దలూరు : బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మరియు గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు తెలిపారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు. శనివారం బక్రీద్ పండుగ నేపథ్యంలో ముస్లిం సోదరులకు, నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, మహనీయుని త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని 'ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## అన్న క్యాంటీన్ కు రూ.10 వేలు విరాళం



గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారిని నరవ గ్రామానికి చెందిన వీరిశెట్టి బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి అన్న క్యాంటీన్ నిర్వహణకు తన వంతు సహకారంగా రూ. 10,000-00 లు అక్షరాల పదివేలు డిడి రూపంలో గ్రామ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గారికి అందచేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు.. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోపాల్ రెడ్డి, బాబాయ్, కిరణ్ కుమార్, రమేష్, పాండు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో ముగ్గురికి తీవ్ర గాయాలు



గిద్దలూరు : రాచర్ల మండలం రంగారెడ్డిపల్లి గ్రామం సమీపం లో అమరావతి ,అనంతపురం జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా ముగ్గురికి తీవ్ర గాయాలు గాయపడ్డ వారు ఇద్దరు కనిగిరి చెందినవారు మరొకరు రాచర్ల మండలం రంగారెడ్డి పల్లికి చెందిన బొంత కార్తీక్ రెడ్డిగా పోలీసులు గుర్తించారు

## లీచీ ఇలా తిన్నారంటే అసలుకే ఎసరు ఖాయం..! ఖాళీ కడుపుతో అస్సలొద్దు..











అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది.. అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది.

1 / 5

లిచీలో 82 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి, చర్మానికి కూడా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది. లిచీలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. లిచీలో 82 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి, చర్మానికి కూడా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది. లిచీలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉ ం చ డ ం లో సహాయపడతాయి.

2 / 5

లిచీ తినడం వల్ల చర్మం మెరుపు సంతరించుకుంటుంది. ఇది చర్మానికి కూడా మేలు చేసే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. అయితే దీనిని సరైన సమయంలో తీసుకుంటేనే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. లిచీ తినడం వల్ల చర్మం మెరుపు సంతరించుకుంటుంది. ఇది చర్మానికి కూడా మేలు చేసే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. అయితే దీనిని సరైన సమయంలో తీసుకుంటేనే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.


3 / 5


చాలా మంది ఖాళీ కడుపుతో లిచీ తింటారు. కానీ ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు లభించవు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లిచీని అల్పాహారం తర్వాత 1 గంట లేదా భోజనానికి 1-2 గంటల ముందు తినాలి. ఇలా లిచీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేస్తుంది. ఇది ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపదు. చాలా మంది ఖాళీ కడుపుతో లిచీ తింటారు. కానీ ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు లభించవు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లిచీని అల్పాహారం తర్వాత 1 గంట లేదా భోజనానికి 1-2 గంటల ముందు తినాలి. ఇలా లిచీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేస్తుంది. ఇది ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపదు.

4 / 5


లీచీలు తీపిగా, జ్యూసీగా, ఎరుపు రంగులో భలే రుచికరంగా ఉంటాయి. అందుకే కొంతమంది ఒకేసారి ఎక్కువ లీచీలను తింటారు. కానీ ఆ తర్వాత మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. అందువల్ల రోజుకు 10-15 లిచీల కంటే ఎక్కువ తినకూడదు. లీచీలు తీపిగా, జ్యూసీగా, ఎరుపు రంగులో భలే రుచికరంగా ఉంటాయి. అందుకే కొంతమంది ఒకేసారి ఎక్కువ లీచీలను తింటారు. కానీ ఆ తర్వాత మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. అందువల్ల రోజుకు 10-15 లిచీల కంటే ఎక్కువ తినకూడదు.

## దేశంలోకి కరోనా కొత్త వేరియంట్.. లక్షణాలను గుర్తించడం ఎలా?









దేశంలో మరోసారి కరోనా మహమ్మారి కలవరం సృష్టిస్తోంది. తాజాగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు నమోదవుతున్నాయి. ఇటీవలే సింగపూర్, హాంకాంగ్‌లో కేసులు నమోదు కాగా.. తాజాగా భారత్‌లో కూడా ఈ కొత్త కేసులు నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా ముంబై, చెన్నై, కర్ణాటక, అహ్మదాబాద్ నగరాల్లో కేసులు నమోదవుతున్నాయి. ప్రస్తుతం మహారాష్ట్రంలో 45, కర్నాటకలో 35, ఢిల్లీలో 27 కరోనా యాక్టివ్ కేసులున్నాయి. దేశంలో మరోసారి కరోనా మహమ్మారి కలవరం సృష్టిస్తోంది. తాజాగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు నమోదవుతున్నాయి. వీటితో పాటు ఎల్‌ఎఫ్.7, ఎన్బీ.1.5 అనే వేరియంట్స్ కూడా వ్యాప్తి చెందుతున్నట్టు కొన్ని నివేదికల ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం భారత్‌లోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్ వంటి నగరాల్లో ఈ కరోనా కొత్త వేరియంట్ కేసులు పెరుగుతున్నట్లు సమాచారం. దేశంలో మరోసారి కరోనా మహమ్మారి కలవరం సృష్టిస్తోంది. తాజాగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు నమోదవుతున్నాయి. వీటితో పాటు ఎల్‌ఎఫ్.7, ఎన్బీ.1.5 అనే వేరియంట్స్ కూడా వ్యాప్తి చెందుతున్నట్టు కొన్ని నివేదికల ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం భారత్‌లోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్ వంటి నగరాల్లో ఈ కరోనా కొత్త వేరియంట్ కేసులు పెరుగుతున్నట్లు సమాచారం.

1 / 5

ఈ కరోనా కొత్త వేరియంట్ పెరుగుదలకు ప్రధాన కారణాలు చూసుకుంటే ప్రజల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం, ఈ కొత్త వెరియంట్‌కు అధిక వ్యాప్తి సామర్థ్యం కలిగి ఉండటం. ఈ రెండు కారణాల వల్ల ఈ కేసులు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఈ కరోనా కొత్త వేరియంట్ పెరుగుదలకు ప్రధాన కారణాలు చూసుకుంటే ప్రజల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం, ఈ కొత్త వెరియంట్‌కు అధిక వ్యాప్తి సామర్థ్యం కలిగి ఉండటం. ఈ రెండు కారణాల వల్ల ఈ కేసులు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి.

2 / 5

ఈ కరోనా కొత్త వేరియంట్ లక్షణాలనాలు కూడా ఇంతకుముందు వచ్చిన ఒమిక్రాన్ లక్షణాల మాదిరే ఉన్నాయి. ప్రధానంగా గొంతు నొప్పి, దగ్గు, అలసట, జ్వరం వంటి లక్షణాలుగా కనిపిస్తాయి. అయితే, ఇంతకు ముందు కరోలా లక్షణాలైన రుచి, వాసన కోల్పోవడం వంటి లక్షణాలు ఈ కొత్త వేరియంట్లలో అంతలా గా కనిపించట్లేదని వైద్యులు చెబుతున్నారు. ఈ కరోనా కొత్త వేరియంట్ లక్షణాలనాలు కూడా ఇంతకుముందు వచ్చిన ఒమిక్రాన్ లక్షణాల మాదిరే ఉన్నాయి. ప్రధానంగా గొంతు నొప్పి, దగ్గు, అలసట, జ్వరం వంటి లక్షణాలుగా కనిపిస్తాయి. అయితే, ఇంతకు ముందు కరోలా లక్షణాలైన రుచి, వాసన కోల్పోవడం వంటి లక్షణాలు ఈ కొత్త వేరియంట్లలో అంతలా గా కనిపించట్లేదని వైద్యులు చెబుతున్నారు.

3 / 5

అయితే ఈకొత్త వేరియంట్ ప్రధానంగా శ్వాసకోశపైనే ఎక్కువ ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇకి కూడా సీజనల్ ఫ్లూ వ్యాదుల మాదిరే వస్తూ పోతూ ఉంటాయని.. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటే ఇది మనపై ఎక్కువ ప్రభావం చూపదని చెబుతున్నారు. అయితే ఈకొత్త వేరియంట్ ప్రధానంగా శ్వాసకోశపైనే ఎక్కువ ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇకి కూడా సీజనల్ ఫ్లూ వ్యాదుల మాదిరే వస్తూ పోతూ ఉంటాయని.. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటే ఇది మనపై ఎక్కువ ప్రభావం చూపదని చెబుతున్నారు.

4 / 5

అయితే ప్రజలు ఈ కొత్త వేరియంట్ల బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తులు తీసుకోవడం ముఖ్యం అంటున్నారు వైద్య నిపుణులు

ముఖ్యంగా, రద్దీ ప్రదేశాలు, ఇండోర్ ప్రదేశాల్లో మాస్కులు పెట్టుకోవడం, చేతులను తరచుగా శుభ్రం చేసుకోవడం, సానీటైజర్లు వాడటం వంటివి పాటించాలంటున్నారు. అనారోగ్యంగా అనిపిస్తే కచ్చితంగా వైద్య సలహా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే అనారోగ్యంతో ఉన్నవారు, వృద్ధులు ఉంటే బూస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ప్రజలు ఈ కొత్త వేరియంట్ల బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తులు తీసుకోవడం ముఖ్యం అంటున్నారు వైద్య నిపుణులు ముఖ్యంగా, రద్దీ ప్రదేశాలు, ఇండోర్ ప్రదేశాల్లో మాస్కులు పెట్టుకోవడం, చేతులను తరచుగా శుభ్రం చేసుకోవడం, సానీటైజర్లు వాడటం వంటివి పాటించాలంటున్నారు. అనారోగ్యంగా అనిపిస్తే కచ్చితంగా వైద్య సలహా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే అనారోగ్యంతో ఉన్నవారు, వృద్ధులు ఉంటే బూస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# ఘనంగా ప్రారంభమైన బడిబాట కార్యక్రమం



కుత్బుల్లాపూర్ **(మరో ఉదయం)** ::ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పిల్లలు ప్రభుత్వ స్కూళ్లలో చదివితే వచ్చే విద్యా, ఆపై అవకాశాలపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించబోతున్నారు. పదవ తరగతి ఫలితాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న డిజిటల్ విద్యా బోధన, సుశిక్షితులైన ఉపాధ్యాయులు కల్పిస్తున్న విద్య, వసతులను సమాజానికి వివరించే ప్రయత్నం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నుండి బడి బాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు కమల్ సింగ్ ప్రారంభించారు. అనంతరం కమల్ సింగ్ ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించి పలు మార్గదర్శకాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ ఐదుగురు ఉపాధ్యాయులతో ఒక గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల







ఇండ్ల దగ్గరకి వెళ్ళి వారికి బడి బాట కార్యక్రమం ఉద్దేశం గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల్లో పాఠశాల పట్ల ఆసక్తి కలిగించాలని, హాజరును పెంచేందుకు ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్య పెరగడమే కాకుండా, తల్లిదండ్రుల్లోనూ పాఠశాలపై విశ్వాసం పెరిగే అవకాశం ఉందన్నారు. బడి బాట, విద్య కోసం మన కృషికి మరో మెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి పగలు పనులు జరగాలి

## రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం త్వరితగతిన ఏర్పాట్లు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం రాత్రి పగలు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9వతేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించనుండగా, జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవం కోసం అన్ని రకాల పనులు వేగవంతంగా చేపట్టాలన్నారు. గార్డెన్ డిజైన్ నాణ్యతగా చేయాలని, అందులో డ్రిప్ ఇరిగేషన్ పెట్టాలన్నారు. అడ్మిన్ బిల్డింగ్ లో గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం చకచకా పెయింటింగ్, కలర్ కోడింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. భవనం లోపల మధ్యలో ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని, చూసేందుకు మంచిగా కనిపించాలన్నారు. భవనంలో అవసరం లేని మెటీరియల్ ని తొలగించాలని, ప్లంబింగ్ చేయాలని, టాయ్ లెట్స్ లోపల కూడా పెయింటింగ్ పూర్తి అవ్వాలన్నారు. ప్రతి గదికి అదనపు లైట్స్ ఏర్పాటు చేసి రాత్రిపూట కూడా పని చేయించాలన్నారు. చిన్నచిన్న ఫర్నిచర్ మరమ్మతులు చేయించాలని, అనవసరమైన ఖర్చు చేయరాదని, ఉపయోగపడే వస్తువులను ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్, క్లీనింగ్ పూర్తిచేయాలని, గ్రౌండ్ ఫ్లోర్ బయట కూడా పెయింటింగ్ చేయించాలన్నారు. అవసరమైన ఏఈలను నియమించి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఎస్ఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఆర్.అండ్.బి డిఈలు బాల కాటమయ్య, పద్మనాభ రెడ్డి, ఏఈలు కోటేశ్వర్ రెడ్డి, వై.కావ్య, ఎం.కావ్య, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణ భూమిని కాపాడి!

# హరిత భూమి గా అభివృద్ధి దిశగా శ్రీకారం!!





ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణంలోని రేగాటిపల్లి రోడ్ సమీపంలో ఉన్న రెవిన్యూ కాలనీ ప్రజలు తమ నివాస ప్రాంతానికి ఆనుకుని ఉన్న 91 సెంట్ల మున్సిపల్ భూమి ఆక్రమణకు గురవుతోంది అనే ఆందోళనతో గురువారం ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయాన్ని ఆశ్రయించి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ని కలిసి భూమిని రక్షించమని విన్నవించారు. ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన హరీష్ బాబు, పట్టణ మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తో కలిసి శుక్రవారం సంబంధిత ప్రదేశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం, అత్యవసర భద్రతా చర్యలుగా ఫెన్సింగ్ పనులను తక్షణమే ప్రారంభించి, ఆ భూమిని ఆక్రమణల నుండి రక్షించే చర్యలు చేపట్టారు. దీనితో పాటు, ఆ భూమిని హరితభూమిగా అభివృద్ధి చేసే దిశగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ......ప్రజల సొమ్ము అయిన మున్సిపల్ భూములు ఎవరి స్వప్రయోజనాలకు బలి కాకూడదు. భవిష్యత్ తరాలకు హరితవాతావరణం అందించేందుకు ఈ స్థలాన్ని పరిరక్షించి, పచ్చదనంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, కుంచపు నారప్ప, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ ఆదాయాన్ని పెంచండి...

## రైతులకు ఉపయోగపడే పనులు చేయండి.. ఎంపీ పార్థసారథి



రాప్తాడు: రాప్తాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కమిటీకి కొన్ని సూచనలు చేశారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం ఎక్కువగా ఉందని ఇక్కడ మార్కెట్ ఆదాయాన్ని పెంచుకునే వనరులు కూడా ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి సమయంలో కమిటీ సభ్యులు దీనిపై దృష్టి సారించి మార్కెట్ వచ్చిన తర్వాత దానిని అభివృద్ధి చేసే విధంగా చూడాలన్నారు. తద్వారా వచ్చిన డబ్బును రైతులకు ఉపయోగించాలని సూచించారు. గత ఐదేళ్లలో రాక్షస పాలన సాగిందన్నారు. ఎక్కడ ప్రజలకు ఉపయోగపడే పని చేయకుండా దాడులు అరెస్టులతో రెచ్చిపోయారన్నారు. అందుకే వారిని ప్రజలు పక్కన పెట్టారన్నారు. వారు చేసిన పని వల్ల రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని.. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుని త్వరలోనే పూర్తి చేసి అన్ని ప్రాంతాలకు మీరు తీసుకొస్తారన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు కూడా ఎక్కువగా వస్తున్నాయని మన పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

# ప్రాచీన భారతీయ నాట్య కళలు..

# సంస్కృతి... సాంప్రదాయాలకు ప్రతికలు.

-నాట్య ప్రదర్శనలతో మేధస్సు వికాసం.

-శ్రీ లలిత నాట్య కళా నికేతన్ వారి వార్షికోత్సవ వేడుకలకు హాజరైన - హరీష్ బాబు.

-సంస్కృతి ప్రతిబింబించే నాట్య కళలకు ప్రోత్సాహం అవసరం.

-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు సందేశం.





ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణంలోని పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో శుక్రవారం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ వారి వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు నాట్య విద్యార్థులకు నిర్వహించిన 45 రోజుల వేసవి శిక్షణా శిబిర ముగింపు కార్యక్రమానికి సంబంధించి ఘనంగా జరగడం విశేషం. ఈ కార్యక్రమానికి శ్రీ లలిత నాట్య కళానికేతన్ అధినేత బాబు బాలాజీ దత్తలూరి అధ్యక్షత వహించగా, వారి ఆహ్వానంపై ముఖ్య అతిథిగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ...... భరత నాట్యంలాంటి ప్రాచీన భారతీయ నాట్య కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఇవి భవిష్యత్తు తరాలకూ మార్గదర్శకంగా నిలుస్తాయి. చిన్నారులు ఈ విద్యను నేర్చుకుంటూ, ప్రదర్శనలు ఇస్తున్న తీరు గర్వకారణం, అని ప్రశంసించి. ప్రతిభను వెలికితీసేలా రూపొందించిన శిక్షణా శిబిరానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, చెన్నమ్మశెట్టి జగదీశ్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు, నాట్యప్రేమికులు భారీగా పాల్గొన్నారు.

# రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల బ్రాండ్ శాశ్వతంగా ఉండేలా చేస్తాం

మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో

ఎమ్మెల్యే పరిటాల సునీత

కక్కలపల్లి టమోటా మార్కెట్ లో

అట్టహాసంగా ప్రమాణస్వీకారోత్సవం

రాప్తాడు నుంచి భారీ ఊరేగింపుతో ఎంపీ పార్థసారథి,

ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ కు ఆహ్వానం

త్వరలోనే రాప్తాడుకు వ్యవసాయ మార్కెట్

యార్డు తీసుకొస్తాం.. పరిటాల సునీత

రైతులకు నిరంతరం అందుబాటులో

ఉండాలన్న పరిటాల శ్రీరామ్







రాప్తాడు జూన్ : రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిలో పరిటాల అనే బ్రాండ్ శాశ్వతంగా ఉండేలా పని చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తో పాటు ఇతర కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలలు వేసి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం అక్కడి నుంచి భారీ ఊరేగింపుగా కక్కలపల్లి టమోటా మార్కెట్ వరకు వచ్చారు. అనంతరం ప్రమాణస్వీకారోత్సవం పండుగ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి వేలాదిమంది కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ నూతన మార్కెట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాప్తాడు నియోజకవర్గంలో విస్తృతంగా పంట సాగు ఉందని.. అయితే ఎంత ఖర్చు పెట్టి పంటలు సాగు చేసినా సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతుంటారన్నారు. ఇలాంటి సమయంలో మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు చొరవ తీసుకుని రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. మార్కెట్ యార్డ్ కార్యాలయంలో కూర్చుని ఉండకుండా నిరంతరం హార్టీకల్చర్, వ్యవసాయశాఖ అధికారులను సమన్వయం చేసుకుని గ్రామాల్లో పర్యటించాలన్నారు. ఏప్రాంతంలో ఎక్కువగా ఏ పంట సాగు చేస్తున్నారో అక్కడ దిగుబడులు ఇతర ప్రాంతాలకు ఎలా తరలించాలన్నది సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ముందు జగన్ని గద్దె దించేందుకు ఏ విధంగా పోరాటం చేశారో.. ఇప్పుడు రైతుల కోసం అదే తరహాలోనే పని చేయాలన్నారు. గతంలో ఉన్న వారు సరిగా పని చేయలేదు కాబట్టే మీకు ఇప్పుడు అవకాశం వచ్చిందన్నారు. మీకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం ఎప్పటికీ ఉంటుందని.. రైతుల కోసం పని చేయాలని శ్రీరాం సూచించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఇప్పుడు మార్కెట్ యార్డ్ కమిటీలో స్థానం దక్కిన ప్రతి ఒక్కరూ ఆ పదవులకు వన్నె తెచ్చే విధంగా పని చేయాలన్నారు. గతంలో ఎక్కువ మంది పోటీ ఉండటం వలన చివరి వరకు కమిటీ ఏర్పాటు కాలేదని.. చివర్లో పదవులు ఇచ్చినా.. సమయం తక్కువగా ఉండటం వలన సరిగా పని చేయలేకపోయారన్నారు. ఇప్పుడు మీకు నాలుగేళ్ల సమయం ఉంటుందని.. కచ్చితంగా రైతులకు ఉపయోగపడే విధంగా పని చేయాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో విస్తృతంగా పంటలు సాగు ఉన్న నేపథ్యంలో ప్రత్యేకంగా మార్కెట్ యార్డ్ అవసరం అన్నారు. గొందిరెడ్డిపల్లి దగ్గర 30ఎకరాల స్థలం ఉందని.. ఇప్పటికే కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లామన్నారు. కచ్చితంగా త్వరలోనే మార్కెట్ యార్డు వస్తుందని..అప్పటి వరకు రాప్తాడులో కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులంతా నిరంతరం రైతులు పండిస్తున్న పంటలను పరిశీలించాలని.. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చూడాలన్నారు. ఒక రైతుకు ఒక పంటలో బాగా లాభం వస్తే.. మిగిలిన వారు కూడా ఒకే సమయంలో ఒకే రకమైన పంటలు వేయడం వలన గిట్టుబాటు ధరలు ఉండటం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులకు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి.. రైతులకు ఏం కావాలన్నది తమ దృష్టికి తీసుకొస్తే.. కచ్చితంగా వాటిని ఎంపీ సాయంతో ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. గతంలో ఫ్యాక్షన్ ప్రాంతంగా ఉన్న రాప్తాడుకు ఓ వైపు హంద్రీనీవా, మరోవైపు పీఏబిఆర్ నీరు తీసుకొచ్చి రైతులు పంటలు పండించుకునే విధంగా చేశామన్నారు. ఇప్పుడు రాప్తాడు వ్యవసాయంలో అగ్రగామిగా ఉందని రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని.. పరిటాల అనే బ్రాండ్ గుర్తుండేలా పనులు ఉంటాయని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. మరోవైపు ప్రమాణస్వీకారం అనంతరం ఛైర్మన్ సుధాకర్ చౌదరి, ఇతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ పరిటాల కుటుంబాన్ని తమ జీవితంలో మర్చిపోమని... రైతుల కోసం శక్తివంచన లేకుండా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామన్నారు...

# బక్రీద్ పర్వదినం వేళ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టండి...

అవాంఛనీయ ఘటనలకు తావుండకూడదు

జిల్లా ఎస్పీ పి.జగదీష్

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు,

ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు చేపట్టండి

శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి పండుగ

ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోండి

జిల్లాలోని ముస్లిం సోదర సోదరీ మణులకు బక్రీద్ శు

భాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ




అనంతపురం క్రైం : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావుండకూడదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సున్నిత ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బీట్లు, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు.అంతేకాకుండా... అన్ని మతాల వారితో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకరి మనోభావాలు మరొకరు గౌరవించేలా మరియు పండుగ సందర్భంగా ఎలాంటి అపోహలకు తావివ్వొద్దని సూచిస్తూ ప్రజలకు తమ స్థాయిలో అవగాహన కల్పించేలా పీస్ కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేయాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌తో సహా ఏదైనా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ఏవైనా అభ్యంతరకరమైన పోస్ట్ షేర్ చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సామాజిక మాధ్యమాల గ్రూపులలో వచ్చే సందేశాలు, దృశ్యాలపై ప్రత్యేక నిఘా ఉంచామని... సైబర్ విభాగం పోలీసులు 24x7 ఆయా గ్రూపులను పర్యవేక్షిస్తూ ఉంటారన్నారు. పండుగ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సులభతరం చేయాలన్నారు. జంతు వధశాలల వద్ద నీటి సమస్య %ఽ% పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలోని ముస్లిం సోదర సోదరీ మణులకు బక్రీద్ శుభాకాంక్షలు,త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలకు సకాలంలో సేవలు అందించాలి!

-గ్రామ ప్రజలకు... సేవలు... పారదర్శకత...ం

సమయపాలన తప్పనిసరి.

-మల్ల కాలువ గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ భూమి పూజ.

-వాల్మీకి మహర్షి ధర్మబోధలు

సమాజానికి మార్గదర్శకం %-% హరీష్ బాబు.

-గ్రామ ప్రజలకు సేవలందించడంలో

పారదర్శకత మరియు సమయపాలన తప్పనిసరి.

- సచివాలయ సిబ్బందితో ు హరీష్ బాబు.

రైతుల కోసం సమర్థ విత్తన పంపిణీపై ప్రత్యేక దృష్టి సాగించాలి.

-రైతు సంక్షేమమే గ్రామ అభివృద్ధికి పునాది.

-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.





ధర్మవరం రూరల్ : ధర్మవరం నియోజకవర్గంలోని రూరల్ మండలంలోని మల్లా కాలువ గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ స్థాపనకు భూమి పూజ కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వాల్మీకి సోదరుల ఆహ్వాన మేరకు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాల్మీకి మహర్షి జీవితం, ధర్మబోధ, సమాజ సేవపై హరీష్ బాబు తమ ప్రసంగంలో వివరించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడి ఉద్యోగులతో సమావేశమయ్యారు. గ్రామ ప్రజలకు సేవలందించడంలో పారదర్శకత మరియు సమయపాలన తప్పనిసరి అని సిబ్బందికి సూచించారు. ప్రజల అవసరాలకు అందుబాటులో ఉండాలని, సమస్యలు ఎదురైన వెంటనే పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని సలహా ఇచ్చారు. తదుపరి, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేరుశెనగ విత్తనాల పంపిణీ పరిస్థితిని తెలుసుకున్నారు. విత్తనాల అందుబాటు, పంపిణీ విధానం, రైతులకు ఇవ్వాల్సిన సమాచారం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. రైతులకు విత్తనాలు సకాలంలో, సముచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రైతు బాగుంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, పలువురు గ్రామ పెద్దలు, వాల్మీకి సోదరులు, బీజేపీ కార్యకర్తలు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలకు సమగ్రంగా పరిష్కారం చూపాలి

అనంతపురం పిజిఆర్ఎస్ కంట్రోల్ రూమ్ నుంచి

యాదృచ్ఛికంగా సీఎం కార్యాలయం పిజిఆర్ఎస్ అర్జీదారునికి

ఫోన్ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

మీ సమస్య పరిష్కారమైందా అంటూ అర్జీదారుడితో ఆరా..

గ్రామ వీఆర్వో, తహసీల్దార్లతో వివరాలు ం

అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్

పిజిఆర్ఎస్ అర్జీకి సంబంధించి సమగ్రంగా పరిష్కారం చేయని

తహసీల్దార్ కు షోకాజ్ నోటీస్ జారీ.

విఆర్ఓకు కాషన్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ అదేశం



అనంతపురం, : అనంతపురం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం పిజిఆర్ఎస్ కంట్రోల్ రూమ్ కి వెళ్లి పిజిఆర్ఎస్ అర్జీలు, వాటి పరిష్కారంపై వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యాదృచ్ఛికంగా (ర్యాండం) సీఎం కార్యాలయం నుంచి వచ్చిన పిజిఆర్ఎస్ అర్జీదారురాలికి జిల్లా కలెక్టర్ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా నేను మీ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతున్నాను.. మీరు ఏమని అర్జీ పెట్టారు, మీకు ఏమైనా ఎండార్స్మెంట్ వచ్చిందా, మీ అర్జీ గురించి మీకు ఎవరైనా మాట్లాడారా, వీఆర్వో, తహసీల్దార్ ఏం చెప్పారు, మీ అర్జీకి పరిష్కారం చూపించారా, ఎప్పటిలోపు పరిష్కారం చూపిస్తారు అనేది సమయం చెప్పారా, తదితర వివరాలను ఆరా తీశారు. అర్జీదారురాలి తనయుడు మాట్లాడుతూ మా అమ్మ పేరు మీద కొంత భూమి ఉంది, ఆ భూమి జాయింట్ ఎల్పీఎంలో ఉంది, దానిలో ఆమె భాగం ఆమెకు ఆన్లైన్ లో ఎక్కించాలని అడగడం జరిగిందని, మాకు పరిష్కారం చూపించలేదని, విఆర్ఓ, తహసీల్దార్లతో మాట్లాడిన స్పష్టంగా వివరించలేదని, ఈ విషయమై సీఎం కార్యాలయంలో అర్జీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత గ్రామ విఆర్ఓ, ఆ మండల తహసీల్దార్ లతో మాట్లాడారు. మీకు సంబంధిత సమస్యపై అవగాహన ఉందా, ఎప్పటిలోపు సమస్య పరిష్కారం చేయగలుగుతారు, అడిగిన దాని ప్రకారం చేయడానికి వీలు అవుతుందా, అవ్వదా, అర్జిదారురాలికి ఏం చెప్పారు, మొత్తం సమస్య గురించి విఆర్ఓ చెప్పారా లేదా, తదితర వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం కార్యాలయం పిజిఆర్ఎస్ అర్జీకి సంబంధించి సమస్య పరిష్కారం అయినట్లు తెలియడం లేదన్నారు. ఈ సమస్యకు సరిగా పరిష్కారం చూపలేదని, ఎన్ని రోజుల లోపల దీనిని పరిష్కారం చేయగలుగుతాము, చేస్తామా, చేయలేదో చెప్పలేదని, వివరాలు కూడా అర్జీదారురాలికి పూర్తిగా చెప్పలేదని, సరైన సమాచారం వారికి ఇవ్వలేదని, సమస్యను సమగ్రంగా పరిష్కారం చేయాలనే ఉద్దేశం లేదని, ఇందుకు మీపై చర్యలు ఉంటాయన్నారు.

**అధికారులపై చర్యలు :**

సీఎం కార్యాలయం పిజిఆర్ఎస్ అర్జీకి సంబంధించి సమస్యను పరిష్కరించని సంబంధిత విఆర్వో, తహసీల్దార్ లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్జీని క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేసి ఫోటో కూడా అప్లోడ్ చేయలేదని, నిర్ణీత సమయంలోపు పరిష్కారం చేయలేదన్నారు. సంబంధిత అర్జీకి సంబంధించి నివేదికను జాయింట్ కలెక్టర్ కి పంపించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత గ్రామ విఆర్ఓకి కాషన్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. సంబంధిత మండల తహసిల్దార్ కు సోకాజ్ నోటీస్ జారీ చేయాలన్నారు. పిజిఆర్ఎస్ తహసీల్దార్ కి కూడా షోకాజ్ నోటీస్ ఇవ్వాలన్నారు. సీఎం కార్యాలయం పిజిఆర్ఎస్ అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి రూప్లానాయక్, పిజిఆర్ఎస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్‌లో మరో నయా ఈవీ స్కూటర్ హల్‌చల్ రూ.42 వేలకే మీ సొంతం

ప్రపంచవ్యాప్తంగా ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరిగింది. ముఖ్యంగా ప్రజలు రోజువారీ పనులకు వెళ్లడానికి ఈవీ స్కూటర్లను వాడేందుకు ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ డిమాండ్‌ను ఉపయోగించుకునే విధంగా కొన్ని కంపెనీలు తక్కువ ధరకే అధునాతన ఈవీలను మార్కెట్‌లో లాంచ్ చేస్తున్నాయి. ఒడిస్సే కంపెనీ కూడా తాజాగా హైఫై పేరుతో మరో ఈవీ స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. భారతదేశంలో ప్రముఖ ఈవీ స్కూటర్ తయారీదారు అయిన ఒడిస్సే మధ్య తరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ హైఫై పేరుతో కేవలం రూ.42 వేలకే ఓ కొత్త ఈవీ స్కూటర్‌ను లాంచ్ చేసింది. ముంబైకి చెందిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ కంపెనీ అయిన ఒడెస్సే మే 10 నుంచి తమ డీలర్ల వద్ద ఈ స్కూటర్ కొనుగోలుకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. అలాగే ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. హైఫై స్కూటర్ లాంచ్‌పై ఒడిస్సే ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు నెమిన్ వోరా మాట్లాడుతూ తక్కువ వేగంతో వెళ్లే హైఫై స్కూటర్ పట్టణ ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకుని లాంచ్ చేశామని స్పష్టం చేశారు. ఒడిస్సే హైఫై స్కూటర్ రెండు బ్యాటరీ ఎంపికలతో లాంచ్ చేశారు. 48 వాట్స్, 60 వాట్స్ బ్యాటరీ ఎంపికలతో ఈ స్కూటర్ కొనుగోలు చేయవచ్చు. ఒడిస్సే హైఫై స్కూటర్ 250 వాట్స్ ఎలక్ట్రిక్ మోటారు ద్వారా శక్తిని పొందితుంది. ఈ స్కూటర్ కేవలం గంటకు 25 కిలో మీటర్ల గరిష్ట వేగంతో మాత్రమే వెళ్తుంది. ముఖ్యంగా పట్టణ ప్రయాణికులకు అనువుగా ఈ స్కూటర్ ఉంటుంది. ఈ స్కూటర్ అధునాతన లిథియం అయాన్, గ్రాఫేన్ బ్యాటరీ సాంకేతికతతో ఆకట్టుకుంటుంది. ఈ స్కూటర్‌ను ఓ సారి ఛార్జ్ చేస్తే 70 నుంచి 89 కిలోమీటర్ల మైలేజీను అందిస్తుంది. ఈ స్కూటర్‌ను ఫుల్ చార్జ్ చేయడానికి 4 నుంచి 8 గంటల సమయం పడుతుంది. ఈ స్కూటర్ తేలికైన, కాంపాక్ట్ నిర్మాణంతో రావడం వల్ల ట్రాఫిక్‌లో కూడా సులభంగా వెళ్లిపోవచ్చు. ఒడిస్సే ఈవీ స్కూటర్‌లో క్రూయిజ్ కంట్రోల్, ఎల్ఈడీ డిజిటల్ మీటర్, రోజువారీ అవసరాలను అనుగుణంగా విశాలమైన బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఈ స్కూటర్ ఐదు విభిన్న కలర్ వేరియంట్లలో లభిస్తుంది. రాయల్ మాట్టే బ్లూ, సిరామిక్ సిల్వర్, అరోరా మాట్టే బ్లాక్, ఫ్లేర్ రెడ్, జాడే గ్రీన్ రంగుల్లో ఈ స్కూటర్‌ను కొనుగోలు చేయవచ్చు. ఈ స్కూటర్ వీల్‌బేస్ 1325 మిమీ, గ్రౌండ్ క్లియరెన్స్ 215 మిమీగా ఉంది. ఈ స్కూటర్ బరువు కేవలం 88 కిలోలు (కర్బ్) మాత్రమే. సస్పెన్షన్ విధుల కోసం టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులు, వెనుక మోనో-షాక్ అబ్జార్బర్‌తో ఆకట్టుకుంటుంది

# ఈ నెల 10 వ తేదీన ఖరీఫ్ విత్తన వేరుశెనగ పంపిణీ

## వ్యవసాయ అధికారులతో మంత్రి చర్చలు



పెనుకొండ : ఖరీఫ్ పంట కు సంబందించిన వేరు శనగ విత్తన పంపిణీ ఈనెల 10 వ తేదీన ప్రారంభించనున్నట్లు మంత్రి సవితమ్మ తెలియచేసారు.ఈ సందర్భంగా పెనుకొండ పట్టణమునందు క్యాంప్ కార్యాలయం నందు శుక్రవారం సత్యసాయి జిల్లా వ్యవసాయ అధికారుల తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, మరియు పెనుకొండ ఏ డి ఏ కృష్ణ మీనన్, వ్యవసాయ అధికారి చందన లు పాల్గొన్నారు.ఈ సమావేశం లో మంత్రి మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ మొదలవుతున్న సందర్భంగా ఎక్కువ విస్తీర్ణం లో పండిస్తున్న పంట వేరుశనగ కావున రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేయుచున్న వేరుశనగ కాయలు, కందులు రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పంపిణీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాలలో రైతులకు అవసరమైన వ్యవసాయ ఎరువులు, మందులు అందుబాటులో ఉంచి రైతులు ఎక్కువగా సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని ఈ ఏడాది రుతుపవనాలు ముందస్తుగా రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్నాయని వర్షాలు కూడా ఆశాజనకంగా కురుస్తున్నాయని తెలియచేసారు. అలాగే సత్యసాయి జిల్లాకు సంబంధించి మండలాలవారీగా రైతు భరోసా కేంద్రాలకు ఎంత వేరుశనగ వచ్చింది, ఇంకా రావాల్సినది ఎంత అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విత్తన పంపిణీ సమయం లో రైతులకు ఇబ్బంది రాకుండా అన్నీ వసతులు కల్పించాలి అని, ఏ విధమైన అవక తవకలు జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు..

# త్యాగానికి ప్రతీక.. బక్రీద్

**ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులుండాలి**

**బక్రీద్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



పుట్టపర్తి : త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు కొనియాడారు.పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే బక్రీద్ పండుగ ఇచ్చే సందేశమన్నారు. శనివారం బక్రీద్ నేపథ్యంలో ముస్లిం సోదరులందరికీ వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ



సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యను వదిలి, కన్నకొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహనీయుడి త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని 'ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు.

# యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : ఈనెల 8వ తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగర శివారులో ఉన్న శిల్పారామంలో ఈనెల 8వ తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా రాష్ట్ర షెడ్యూల్ మేరకు ఈనెల 8వ తేదీన సోమవారం ఉదయం నిర్వహించే జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఆయుష్ శాఖ, స్పోర్ట్ అథారిటీ, టూరిజం శాఖ, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్డీవో, తదితర అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కోసం అవగాహన కల్పించాలన్నారు. శిల్పారామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, బాగా తయారు చేయాలని, పెయింటింగ్ వేయాలని, మొక్కలు నాటి పచ్చదనం పెంచాలన్నారు. పర్యాటక ప్రాంతమైన శిల్పారామంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఎస్ఈ చంద్రశేఖర్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, తహసీల్దార్ హరికుమార్, ఆయుష్ అధికారులు డా.భాస్కర్, డా.లాల్యా నాయక్, యోగా గురువు కృష్ణవేణి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పసిడి ప్రియులకు షాక్ మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు లేటెస్ట్‌గా తులం ఎంత ఉందంటే



బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి.. బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి.. వాస్తవానికి అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతుంటాయి. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 99వేలకు పైగా ఉంది. మే 08 2025 గురువారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. ధరలు స్వల్పంగా పెరిగాయి.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.90,760 గా ఉండగా.. 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.99,010 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,100లుగా ఉంది. పదిగ్రాముల బంగారంపై రూ.100, కిలో వెండిపై రూ.100 మేర ధర పెరిగింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

**ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..**

**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,910, 24 క్యారెట్ల ధర రూ.99,160 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.98,010 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల రేటు రూ.99,010 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

**వెండి ధరలు..**

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,11,100
విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,11,100
ఢిల్లీలో వెండి కిలో ధర రూ.99,100
ముంబైలో రూ.99,100
బెంగళూరులో రూ.99,100
చెన్నైలో రూ.1,11,100 లుగా ఉంది.

కాగా, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# అభం శుభం తెలియని బాలిక విషయంలో కూడా నీచ రాజకీయాలేనా

**వైసీపీ నాయకులకు కనీసం ఇంకిత జ్ఞానం ఉందా**

**మైనర్ బాలికపై అఘాయిత్యంలో పోలీసులు అరెస్టులు చేస్తున్నారు**

**ఏ పార్టీ వారు ఉన్నా.. ఏ కులం వారున్నా చర్యలు తీసుకోమని చెప్పాం**

**మహిళల విషయంలోనైనా మీ వికృత రాజకీయాలు, రాతలు మానుకోండి**

అనంతపురం : వైసీపీ నాయకులు ఇప్పటి వరకు శవాలను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు చేశారనుకుంటే.. ఇప్పుడు అమాయక మైనర్ బాలిక విషయంలో కూడా వికృత రాజకీయాలు చేస్తున్నారంటూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజమెత్తారు. రామగిరి మండలంలోని కర్ణాటక సరిహద్దులో ఉన్న ఒక గ్రామంలో మైనర్ బాలికపై అఘాయిత్యం చేసిన సంఘటనలో టీడీపీ నేతలు ఉన్నారని.. వారిని పరిటాల సునీత వెనకేసుకొస్తున్నారంటూ సాక్షి దిన పత్రికలో



వచ్చిన వార్త మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి ప్రోద్బలంతో ఇలాంటి వార్తలు రాస్తున్నారు.. కనీసం వివరణ తీసుకునే పద్ధతి లేదా అంటూ ప్రశ్నించారు. ఈ ఘటన తనకు తెలిసిన వెంటనే ఇందులో ఏ పార్టీ వారు ఉన్నా..ఏ కులం వారు ఉన్నా.. ఏ మతం వారు ఉన్నా... వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. మైనర్ బాలిక పట్ల ఇంత దారుణంగా వ్యవహరించిన వారిని ఎవరైనా వెనుకేసుకొస్తారా అంటూ నిలదీశారు. ఇలాంటి సంస్కార హీనమైన ఆరోపణలు మీ కరపత్రికలో ప్రచురించడం మానుకోవాలని మండిపడ్డారు. ప్రస్తుతం ఈ కేసులో నలుగుర్ని అరెస్ట్ చేస్తే.. అందులో ఇద్దరు వైసీపీకి చెందిన వారు ఉన్నారని.. దీనికేం సమాధానం చెబుతారని నిలదీశారు. మనుషుల చావులతో ఎలాగో రాజకీయాలు చేస్తున్నారు.. మీ కుట్ర, నీచ రాజకీయాలకు కనీసం అమాయక బాధిత బాలికలను, మహిళల్ని అయినా వాడుకోకుండా ఉండాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఈసంఘటనను జిల్లా ఎస్పీ కూడా సీరియస్ గా తీసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత కోరారు...


# చివరి దశకు చేరుకున్న వీఆర్సీ హై స్కూల్ ఆధునీకరణ పనులు

**వి ఆర్ హైస్కూల్లో జరుగుతున్న పనులను పరిశీలించిన పొంగూరు షరణి**

**రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ మహా సంకల్పంతో వీఆర్ఐ స్కూల్ రేకులు మార్పు**

**మంత్రి లోకేష్ ఆశయం అదే**

**పేద విద్యార్థులకు ఇంటరాక్టివ్, డిజిటల్ విద్యను అందించడమే లక్ష్యం**



నెల్లూరు : పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలని మహా సంకల్పంతో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ సంకల్పించిన వి ఆర్ హై స్కూల్ ఆధునీకరణ పనులు చివరి దశకు చేరుకున్నట్లు మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలిపారు. కార్పొరేట్ స్కూల్స్ ని తలదన్నేలా సిద్దమౌతున్న పేదపిల్లల పాఠశాల వి ఆర్ హైస్కూల్ ను ఆమె పరిశీలించారు. పనుల పురోగతిని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతి గదికి వెళ్లి ఏర్పాటు చేసిన వసతులను, ఫర్నిచర్ ను, ప్లే గ్రౌండ్ ను పరిశీలించారు. పనులు నాణ్యవంతంగా వేగంగా చేస్తున్న ఎన్సిసి సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా పొంగూరు షరణి మాట్లాడుతూ వెంకటగిరి రాజా గార్ల సహాయంతో వీఆర్సీని అభివృద్ధిచేసారన్నారు. 1875 లో మహోన్నత ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వీఆర్సీకి గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. ఎంతోమంది ప్రజాప్రతినిధులను, వ్యాపార వేత్తలను , మేధావులను సమాజానికి అందించిందన్నారు. అంతటి చరిత్ర ఉన్న వీఆర్సీ హై స్కూల్ ను వైఎస్సార్సీపీ హయాంలో మూత వేయడం దౌర్భాగ్యమని మండిపడ్డారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి లోకేష్ సహకారంతో వీఆర్సీ పునః ప్రారంభానికి మా నాన్న నారాయణ సంకల్పించారని తెలియజేశారు. ఆ మేరకు ఆధునీకరణ పనుల బాధ్యత తనకు అప్పగించారని చెప్పారు. పేద విద్యార్థులకు ఇంటరాక్టివ్ , డిజిటల్ విద్యను ఈ ఏడాది నుంచి అందించబోతున్నట్లు వెల్లడించారు. ఏపీ ని డిజిటల్ ఇండియా చేయాలన్నది మంత్రి లోకేష్ బాబు ఆశయం అని తెలియజేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇంటర్ నేషనల్ స్కూల్స్ లో ఉండే స్టాండర్స్ ఇక్కడ ఉంటాయని చెప్పారు. %ూ%4 కింద ఇరవై మంది విద్యార్థుల కుటుంబాలను దత్తత తీసుకొంటున్నానని ప్రకటించారు. పేదపిల్లల కోసం జరుగుతున్న యజ్ఞంలో భాగస్వామిని కావటం అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నారాయణా విద్యాసంస్థల ఇంచార్జిలు ,ఎన్సీసీ మేనేజర్ లు పాల్గొన్నారు .



# భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం

**సత్య సాయి బాబా నడయాడిన చిత్రావతి నదిని అత్యంత సుందరీ కారణంగా తీర్చిదిద్దుదాం**

**జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ కార్యాలయంలో పుట్టపర్తి అభివృద్ధిపై జోయాలుకాస్ జ్యువలరీ ప్రతినిధులు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి : పుట్టపర్తిని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయండి పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తిని పర్యాటకంగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా నేడు ప్రముఖ జయాలుకాస్ జ్యువలరీ కంపెనీ ప్రతినిధులు కోటి రూపాయలతో పలు అభివృద్ధి కేషన్ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారని.వాణిజ్య సంస్థల సామాజిక బాధ్యత నిధి ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రముఖ కంపెనీలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు.శుక్రవారం పుట్టపర్తి లోని జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, అధ్యక్షతన జోయాలుకాస్ జ్యువలరీ ప్రతినిధులు టూరిజం ఇరిగేషన్ జిల్లా అధికార యంత్రాంగం తో పుట్టపర్తి అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు సందర్భంగా పలు అభివృద్ధి పనులకు తమ వంతు చేయుతనివ్వాలని పలు కార్పొరేట్ సంస్థలను ఎమ్మెల్యే కోరారు. పుట్టపర్తిని పర్యాటకంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా ప్రకృతభంగా సత్య సాయిబాబా నడవడానికి చిత్రావతి నదిని అత్యంత సుందరీ కారణంగా తీర్చిదిద్ది ఫుట్పాత్తులు లైటింగ్స్ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పార్కులు వంటివి అభివృద్ధి పనులకై శ్రీకారం చుడుతున్నామని తెలియజేశారు.

# వైద్యులు, సిబ్బంది స్నేహపూర్వకంగా మెలగాలి

**ప్రతి ఒక్కరి ప్రవర్తన బాగుండాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**



అనంతపురం,: ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగులతో స్నేహపూర్వకంగా మెలగాలని, ప్రతి ఒక్కరి ప్రవర్తన బాగుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవల మీద ఆర్టిజిఎస్ ద్వారా తీసుకున్న ఫీడ్బ్యాక్ పై జిల్లాలోని పి.హెచ్.సి, యు.పి.హెచ్.సి, ఎన్టీఆర్ వైద్య సేవ హాస్పిటల్స్ డాక్టర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీ వైద్య సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగారా, మీకు అవసరమైన మందులు ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా ఇచ్చారా లేదా బయటకు రాసి ఇస్తున్నారా, ఇటీవల వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళినప్పుడు డాక్టర్ గారు మిమ్మల్ని పరీక్షించారా అంటూ పలు ప్రశ్నలను ప్రజలతో ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది ప్రొఫెషనల్ గా ఉండాలని, ప్రవర్తన మంచిగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ వైఖరి మార్చుకొని స్నేహపూర్వకంగా వెలగాలని, ఆసుపత్రి సిబ్బందితో కూడా మాట్లాడి వారికి ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. ఆసుపత్రిలోని ఫార్మసిస్టులను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. మీ కార్యాలయంలో మీరు ఎలా మాట్లాడుతారు మీకు తెలిసి ఉంటుందని, ప్రతి ఒక్కరూ మంచిగా ప్రవర్తించాలన్నారు. ఆయా ప్రశ్నలకు సంబంధించిన ఫీడ్బ్యాక్ పై ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. ఏ ఆసుపత్రిలో పరిశీలన జరుగుతుందో తెలియదని, క్షేత్రస్థాయిలో రియాలిటీని తనిఖీ చేయడం జరుగుతుందని, అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, పి.హెచ్.సి, యు.పి.హెచ్.సి, ఎన్టీఆర్ వైద్య సేవ హాస్పిటల్స్ డాక్టర్లు పాల్గొన్నారు.

# మళ్లీ సీన్ రివర్స్ బంగారం ధరల్లో ఊహించని మార్పు తులం ఎంతంటే

బంగారంపై పెట్టుబడి పెట్టిన వారికి ఇది లాభదాయకం అంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. కానీ, ప్రస్తుత పెళ్లిళ్ల సీజన్, వచ్చే పండుగల నేపథ్యంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి మాత్రం ఇది ఒక రకంగా చెప్పాలంటే షాకింగ్ న్యూస్ అని చెప్పవచ్చు అంటున్నారు. మరోవైపు భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం ప్రారంభం అయింది. మే 7వ తేదీ బుధవారం బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ.9,847లకు చేరుకుంది. అదే క్రమంలోనే 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ. రూ.9,026లు పలుకుతోంది. ఇక,18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రు.7,385లకు అమ్ముడవుతోంది.

**పలు నగరాల్లో బంగారం ధరలు..**

చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,470 వద్ద కొనసాగుతుంది.

మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు..బొడ్డు చుట్టూ

అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,470 వద్దకు చేరింది.

ఇక ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.90,410కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,620 వద్ద కొనసాగుతుంది.

కోల్ కత్తాలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,470కు చేరింది.

బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,470 వద్ద కొనసాగుతుంది.


**వెండి ధరలు పరిశీలించినట్టయితే**

ఇకపోతే, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. దేశీయ మార్కెట్లో వెండి ధర గ్రాముకు రూ.107.80 లు కాగా, కిలో వెండి ధర రూ.1,07,800.

# ప్లేట్‌లో రోటీ లేదు అణు బాంబు వేస్తామని బెదిరిస్తున్నారు పాక్‌లో కిలో పిండి ధర ఎంత

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారతదేశం-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. పాకిస్తాన్‌పై చర్య తీసుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్రివిధ దళాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. ఆ తర్వాత భారత సైన్యం యుద్ధానికి సన్నాహాలు ప్రారంభించింది. ఈ సన్నాహాలలో భాగంగా, యుద్ధం జరిగితే తమను తాము రక్షించుకోవడానికి, మే 7వ తేదీన దేశవ్యాప్తంగా అనేక నగరాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతీకార చర్యకు భారత సైన్యం సిద్ధమవుతున్న తీరు చూసి, పాకిస్తాన్ నాయకులు,


# 20 ఏళ్ల 'భద్ర'.. ఈ హిట్ సినిమాను మిస్ చేసుకున్న ఇద్దరు స్టార్ హీరోలు




రవితేజ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది 'భద్ర'. ఈ సినిమా కథను ఇద్దరు హీరోలు వదులుకున్నారు. వాళ్లెవరంటే..రవితేజ హీరోగా బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం 'భద్ర'. నేటికి ఈ సినిమా విడుదలై 20ఏళ్లు పూర్తయింది రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకులను అలరించిన ఈ సినిమా కథను అల్లు అర్జున్ , ఎన్టీఆర్ ఇద్దరూ మిస్ చేసుకోవడంతో రవితేజ అకౌంట్‌లోకి వెళ్లింది."భద్ర' సినిమా కథను బోయపాటి మొదట నాకు చెప్పారు. నాకు ఆ కాన్సెప్ట్ చాలా నచ్చింది. కానీ, డేట్స్ కుదరకపోవడంతో దాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అప్పుడు ఆర్య సినిమా సెట్స్‌పై ఉంది. అది పూర్తి చేయడానికి చాలా సమయం పడుతుందని బోయపాటికి చెప్పాను. ఈ కథను దిల్‌రాజుకు చెప్పడంతో ఆయన ఈ సినిమాను నిర్మించారు. దిల్‌రాజుకు కథ చెప్పాను కాబట్టే ఆ సినిమాలో థ్యాంక్స్ కార్డు కూడా నాపేరు మీద పడింది" అని అల్లు అర్జున్ చెప్పారు. అప్పటినుంచి బోయపాటి – బన్నీ కాంబినేషన్‌లో ఎన్నో కథలు మధ్యలోనే ఆగిపోయాయి. చివరకు వీరిద్దరి కాంబోలో 'సరైనోడు' వచ్చింది.అలాగే ఈ సినిమా కథ చేయడానికి ఎన్టీఆర్‌కు కూడా కుదరకపోవడం గమనార్హం. ఈ విషయాన్నే ఆయనే స్వయంగా చెప్పారు. "భద్ర' సినిమా కథను బోయపాటి నాకు వినిపించినప్పుడు నిజంగా భయపడ్డాను. ఆయన కథ చెప్పే విధానం కూడా నన్ను భయపెట్టింది. ఆరోజు ఆయన వివరించిన తీరుకో లేదంటే కథకు నేను కనెక్ట్ కాలేకనో భద్రను వదులుకున్నాను. కానీ.. ఆ సినిమా చేయలేకపోయినందుకు ఇప్పటికీ బాధపడుతుంటాను. ఈ విషయం చెప్పడానికి నేనేం మొహమాటం పడడం లేదు" అని ఎన్టీఆర్ ఓ సందర్భంలో చెప్పారు. వీరిద్దరి కాంబినేషన్‌లో 'దమ్ము' సినిమా వచ్చి హిట్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.రవితేజ సరసన మీరా జాస్మిన్ నటించిన 'భద్ర' యూత్‌ను ఆకట్టుకుంది. ఆపదలో ఉన్న అమ్మాయిని రక్షించే యువకుడి కథగా ఇది రూపొందింది. ఈ సినిమాలోని పాటలు ఇప్పటికీ సోషల్ మీడియాలో వినిపిస్తూనే ఉన్నాయి. తెలుగులో సూపర్ హిట్ కావడంతో హిందీ, తమిళ్‌లోనూ రీమేక్ చేశారు.

# సిందూరం ఎక్కడ అని ప్రపంచం అడుగుతోంది

## పహల్గాం ఉగ్రదాడిపై అమితాబ్ బచ్చన్ భావోద్వేగ పోస్ట్



కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి ఘటన యావత్ భారతదేశాన్ని కలచివేసింది. ఈ ఘటనకు ప్రతీకారంగా పాకిస్తాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పహల్గాం ఘటన, ఆపరేషన్ సిందూర్‌లపై ఇప్పటికే పలువురు ప్రముఖ నటీనటులు స్పందించారు. తాజాగా ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "భార్యతో కలిసి వేసవి సెలవుల కోసం పహల్గాం వెళ్లిన భర్తను ఉగ్రమూక కాల్చి చంపింది.తన భర్తను చంపవద్దని ఆ భార్య ఎంతగానో ఏడుస్తూ, ప్రాధేయపడినా ఆ ఉగ్ర ఉన్మాది వినలేదు. ఆమె కళ్ల ముందే భర్తను అతి కిరాతకంగా కాల్చి చంపాడు. ఆమెను విధవరాలని చేశాడు. భర్త మరణాన్ని తట్టుకోలేని ఆ భార్య... తనను కూడా చంపేయమని అడిగినా... 'నిన్ను చంపను... వెళ్లి చెప్పుకో..' అని ఆ రాక్షసుడు అన్నాడు. నా కుమార్తెలాంటి ఆమె మానసిక స్థితి చూస్తుంటే .. 'ఆమె వద్ద చితాభస్మం ఉన్నా... సిందూరం ఎక్కడ అని ప్రపంచం అడుగుతోంది' అని మా నాన్న (హరివంశ్ రాయ్ బచ్చన్) రాసిన ఓ పద్యంలోని వాక్యం నాకు గుర్తొచ్చింది. అందుకే నేను నీకు సిందూరం ఇస్తున్నా... అపరేషన్ సిందూర్... జై హింద్... భారత సైన్యమా... ఎప్పటికీ ఆగకు... వెనకడుగు వేయకు" అంటూ భావోద్వేగమైన ?పోస్ట్‌ను షేర్ చేశారు అమితాబ్ బచ్చన్.





# సాయిపల్లవి గురించి ఇవి మీకు తెలుసా?



సాయిపల్లవి అసలు పేరు సాయిపల్లవి సెంథామరై కన్నన్.
తమిళనాడులో కోటగిరిలో జన్మించింది



1992 మే 9న బడగ కమ్యూనిటీలో పుట్టింది.
ఈమె ట్రైన్డ్ డ్యాన్సర్ కాదు



కస్తూరి మాన్ (2005), ధామ్ ధూమ్ (2008) సినిమాల్లో జూనియర్ ఆర్టిస్ట్ గా చేసింది.
2015లో వచ్చిన మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో హీరోయిన్ అయిపోయింది




తెలుగులో ఈమె చేసిన మొదటి సినిమా ఫిదా.
ఒక్క మూవీతో టాలీవుడ్ లో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది



ప్రస్తుతం పాన్ ఇండియా మూవీ 'రామాయణ్'లో సాయిపల్లవి సీత పాత్ర
ఇది గనక హిట్ అయితే ఈమె రేంజ్ ఎక్కడికో వెళ్లిపోవడం గ్యార



సాయిపల్లవికి పూజా కన్నన్ అనే చెల్లి ఉంది.
ఈమె గతేడాది ప్రేమ వివాహం చేసుకుంది.
పూజా గతంలో ఓ తమిళ సినిమాలో నటించింది

# అందాలతో సెగలు పుట్టిస్తున్న సాక్షి మాలిక్..



Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com